తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice
వార్త పత్రిక

11-06-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 124

PUBLISHED FROM HYDERABAD    పేజీలు-8    వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి
People's Voice
వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575




## ఇక స్ట్రాంగ్ పోలీసింగ్!

- ఫ్రెండ్లీ ప్రజలకే.. రౌడీ షీటర్లకు కాదు
- చట్ట వ్యతిరేకత కార్యకలాపాలకు పాల్పడితే ఉరుకునేదిలేదు
- మైనర్ డ్రైవింగ్ ఇప్పుడు పెద్ద సమస్య
- గంజాయి సాగుపై కఠిన చర్యలు
- రైతు భరోసా వారికి రాదు
- డ్రైవింగ్ లైసెన్స్ గ్రామ సభల్లోనే ఇస్తున్నాం
- నక్సలిజం దాదాపుగా అంతరించిపోయింది
- సైబర్ క్రైమ్ నియంత్రణ ఇప్పుడు పెద్ద టాస్క్ డీజీపీ సీవీ ఆనంద్

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
చట్టాన్ని గౌరవించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలంగాణ డీజీపీ సివి ఆనంద్ పేర్కొన్నారు.బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో ప్రగతి ప్రణాళిక ప్రజా పాలనలో భాగంగా వివిధ కార్యక్రమాలలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ లో

మిగతా 2వ పేజీలో..

## ఘనా పారిశ్రామికాభివృద్ధికి సహకారం

- రిపబ్లిక్ ఆఫ్ ఘనా ఉన్నతస్థాయి బృందం భేటీలో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 10 :**
రిపబ్లిక్ ఆఫ్ ఘనా పారిశ్రామికాభివృద్ధికి మార్గ నిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా

మిగతా 2వ పేజీలో..



# ఇక అందరికీ ఒకటో తేదీనే జీతం!

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఎస్ హెచ్చరిక
- నెలంతా కష్టపడే ఉద్యోగికి ఒకటో తారీఖే ముఖ్యం
- సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ
- ఇబ్బందులు ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం
- విద్యుత్ శాఖ పెన్షనర్ల నిరసనల ప్రభావం..
- ఒకటో తేదీ నినాదంపై ప్రభుత్వం తక్షణ స్పందన
- అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకూ ఒకటో తేదీనే చెల్లించాల్సిందే..
- లోటు బడ్జెట్, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల సంక్షేమానికే సర్కార్ పెద్దపీట
- ప్రభుత్వ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షా తిరేకాలు
- సమస్యల పరిష్కారంలో 'పెద్దన్న' పాత్ర..
- ఉద్యోగ పక్షపాతిగా నిలిచిన రేవంత్ సర్కార్

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
తెలంగాణలోని అందరు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీనే జీతం ఇవ్వాల్సిందేనని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల 'మాకు ఒకటో తేదీనే జీతం ఇవ్వాలి' అంటూ కొన్ని కార్పొరేషన్లలో ఉద్యోగులు లేవనెత్తిన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సమీక్షా సమావేశంలో తీవ్రంగా స్పందించారు. 'ఉద్యోగులందరినీ సమానంగా చూడాల్సిందే.. అందరికీ ఒకటో తేదీనే జీతం అందాలి' అని ఆయన అధికారులను ఆదేశించారు. కొన్ని కార్పొరేషన్లలో ఉద్యోగుల జీతాలు సగం నెల గడిచాక రావడంపై సీఎం తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. నెలంతా కష్టపడే ఉద్యోగికి మొదటి తేదీ అత్యంత ప్రాధాన్యమైనదని, అలాంటిది పక్షం రోజులు గడిచినా జీతం రాకుంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆయన అధికారులను ప్రశ్నించారు. నిధుల పరంగా ఏవైనా ఇబ్బందులు ఉంటే ఆర్థిక శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని, ఆయనే అంతా చూసుకుంటారని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**విద్యుత్ కార్మికుల నిరసన ప్రభావమేనా?**
తెలంగాణలోని విద్యుత్ శాఖకు సంబంధించి మే నెల పెన్షన్ దాదాపు 8 రోజుల పాటు ఆలస్యం కావడం, దీంతో అన్ని సంఘాలు ఏకమై 'మాకు ఒకటో తేదీనే జీతం ఇవ్వాలి' అంటూ ముక్తకంఠంతో నిరసన తెలపడం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఆ ఆలస్యానికి కారణమైన అధికారి తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆ నేపథ్యంలోనే ఇకపై తెలంగాణ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. కేవలం రెగ్యులర్ ఉద్యోగులకే కాక, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి సైతం ఒకటో తేదీనే జీతం అందేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

మిగతా 2వ పేజీలో..



## బీసీ రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్త ఉద్యమం: కవిత

- బీసీ హక్కుల సాధనకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం
- కేంద్రంపై ఒత్తిడి తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- దేశవ్యాప్తంగా 50 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం టికెట్లు ఇస్తామని హామీ
- బీసీ నాయకులతో సమావేశమైన తెలంగాణ రక్షణ సేన చీఫ్

**హైదరాబాద్,సిరి న్యూస్:**
చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, శ్రీకాంతాచారి వంటి ఉద్యమ వీరుల ఆశయాల సాధన కోసమే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ప్రారంభించానని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల

మిగతా 2వ పేజీలో..



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



- హెల్మెట్ ధరిస్తే ప్రాణ రక్షణ
- అంతా అప్రమత్తంగా వుంటే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి
- డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ ఎం భగవత్

**పటాన్ చెరు జూన్ 10 సిరి న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఘసల్వాడి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్ ముఖ్య



## వచ్చే వేసవి నాటికి 'మేడిగడ్డ' పునరుద్ధరణ పూర్తి

- జూలై నాటికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ 2026 నాటికి పునరుద్ధరణ డిజైన్ల సిద్ధం
- నవంబర్-డిసెంబర్‌లో పునరుద్ధరణ పనులు ప్రారంభం
- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మేడిగడ్డ, జూన్ 10 సిరి న్యూస్:**
మేడిగడ్డ బ్యారేజీతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యంత శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి 2027 వేసవి నాటికి పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్

మిగతా 2వ పేజీలో..



## ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు

- టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ
- ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది
- బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్

2

## సుస్థిర మైనింగ్‌లో సింగరేణి మరో మైలురాయి

- వడ్డీతో రూ.40 కోట్ల డిపాజిట్ తిరిగి చెల్లించిన కేంద్ర సంస్థ
- డోర్లీ-2 గని మూసివేతలో ఆదర్శంగా నిలిచిన సింగరేణి

**సింగరేణి భవన్, జూన్ 10 సిరి న్యూస్:**
బొగ్గు గనుల నిర్వహణలో మాత్రమే కాకుండా, గనుల మూసివేత అనంతరం పర్యావరణ పరిరక్షణలోనూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తున్న సంస్థగా సింగరేణి మరోసారి

మిగతా 3వ పేజీలో..






## మెట్రో స్టేషన్ల కింద లీజుకు ఎలా ఇస్తారు

- పాదచారులకు ఇబ్బంది కలిగించడంపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, జూన్ 10 సిరి న్యూస్:**
మెట్రోస్టేషన్ల కింద పాదచారుల కోసం కేటాయించిన ఫుట్‌పాత్ ప్రాంతాల్లో స్టాళ్ల ఏర్పాటుపై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పాదచారులు నడిచే ప్రాంతాలను

మిగతా 2వ పేజీలో..

## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక



- గిరిజన హక్కుల పరిరక్షణకు చట్టం కీలకం
- పీసా చట్టంపై వర్క్‌షాపు ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 10 సిరి న్యూస్:**
పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు పీసా చట్టం కీలకమని మంత్రి

మిగతా 2వ పేజీలో..

# ఘనా పారిశ్రామికాభివృద్ధికి సహకారం

**మొదటిపేజీ తరువాయి**

ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న ఫార్మా హబ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ దేశ ప్రెసిడెన్షియల్ అడ్వైజర్ ఆగస్టస్ ఒబువాడుం టానో నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ - ఘనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఘనా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 24 అవర్ ఎకానమీ అండ్ యాక్సలరేటెడ్ ఎక్స్ పోర్ట్ డెవలెప్ మెంట్ ప్రోగ్రాం, ఫార్మా హబ్ ఏర్పాటు తదితర అంశాలను ఆగస్టస్ ఒబువాడుం టానో వివరించారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును విజ్ఞప్తి చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఆనతికాలంలోనే పారిశ్రామికరంగంలో తెలంగాణ అద్భుతమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీ'లను ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్ మాన్యుఫ్యాక్చరింగ్, రీసెర్చ్, వ్యాక్సిన్ల తయారీ, గ్లోబల్ సప్లై చైన్ నిర్వహణ, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకున్న అంతర్జాతీయ నైపుణ్యాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఘనా ప్రతినిధులకు చెప్పారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనలో తెలంగాణ ఒక నమ్మకమైన భాగస్వామిగా ఉంటుందని భరోసానిచ్చారు.

# వచ్చే వేసవి నాటికి 'మేడిగడ్డ' పునరుద్ధరణ పూర్తి

**మొదటిపేజీ తరువాయి**

ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జీపీఆర్) సర్వేలు, పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాలు పూర్తవుతాయని, అనంతరం సేకరించిన నివేదికలను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ)లకు పంపుతామని తెలిపారు. వాటి సూచనల మేరకు 2026 సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లను ఖరారు చేస్తామనిరు. వర్షాకాలం ముగిసిన వెంటనే 2026 నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ తొలి వారంలో పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని, ఒకే పని సీజన్‌లో పనులు పూర్తి చేసి 2027 వేసవి నాటికి బ్యారేజీలను తిరిగి అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైడ్రాలజికల్ అధ్యయనాలతోపాటు జియోటెక్నికల్ బోర్‌హోల్ పరిశోధనలు, ఇతర సాంకేతిక పరీక్షలను వేగవంతం చేశామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్యారేజీల్లో జీపీఆర్ పరీక్షలు 90 శాతం పూర్తయ్యాయని, బోర్‌హోల్, జియోటెక్నికల్ పరిశోధనలు 80 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ చివరి నాటికి అన్ని పరీక్షలు, పరిశోధనలు పూర్తవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా ఉండేందుకు 40 నుంచి 80 మీటర్ల లోతు వరకు బోర్‌హోల్స్ తవ్వి భూగర్భ పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థల ఆమోదం వచ్చిన తర్వాతే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు

**గత పాలకుల నిర్ణయాలే ముంచాయి**

బీఆర్ఎస్ పాలకుల తప్పుడు నిర్ణయాలు, లోపభూయిష్ట విధానాలు, నిర్మాణ లోపాల కారణంగానే మేడిగడ్డతోపాటు ఇతర బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆరోపించారు. 2023 అక్టోబర్‌లో జరిగిన నష్టం గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, అనంతరం నిర్వహించిన విచారణల్లో జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ, న్యాయ కమిషన్‌లు పలు నిర్మాణ, డిజైన్, నిర్వహణ లోపాలను గుర్తించాయి' అని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38వేల కోట్ల అంచనా వ్యయంతో డాక్టర్ అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేశారు. 2014 నాటికే దాదాపు మూడోవంతు పనులు పూర్తయ్యాయని చెప్పారు. అదే ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 201617 నాటికే పూర్తై సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచిందని విమర్శించారు. రూ.38వేల కోట్లతో ప్రారంభమైన ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.లక్ష కోట్లు దాటిందని, 'కాగ్' అంచనాల ప్రకారం అది రూ.1.45 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు. ఇంత భారీ ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ 2023 డిసెంబర్ 7 తర్వాత మూడు బ్యారేజీలు వినియోగంలో లేకపోవడం అత్యంత దురదృష్టకరమైన పరిణామంగా ఆయన అభివర్ణించారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రజలపై, రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడిందంటూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించిందని పేర్కొన్నారు. పునరుద్ధరణ డిజైన్ల కోసం ప్రపంచ ప్రఖ్యాత కన్సల్టెంట్ సంస్థ ఏఎఫ్ఆర్‌వైను ఐఐటీ ముంబయితో కలిసి నియమించామని తెలిపారు. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నమూనా అధ్యయనాలు, సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తోందని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణులను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ఎన్‌డీఎస్ఏ గుర్తించిన స్కౌర్ డెప్త్, కట్ ఆఫ్ డెప్త్, టెయిల్ వాటర్ రేటింగ్ కర్వ్, ఎనర్జీ డిసిపేషన్, గేట్ల నిర్వహణ వంటి కీలక అంశాలపై సమగ్ర అధ్యయనాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

# పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

**మొదటిపేజీ తరువాయి**

సీతక్క పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మ□లస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి కార్పొరేట్ల చేతుల్లోకి సహజ వనరులు వెళ్లకూడదన్నారు. పీసా చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా చెప్పుకొచ్చారు. ఉన్నవారి కోసం కాదు.. లేని వారి కోసం పనిచేయడమే ప్రజాసేవ అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపాయాల కొరత ఉందని సీతక్క వెల్లడించారు. గుట్టలు కరిగిపోతున్నాయని.. సహజ వనరులు క్షీణిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలను మరింత బలోపేతం చేయాలన్నారు. పీసా అమలులోని సవాళ్లకు వర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. 'సర్పంచ్ సంవాద' ద్వారా 4,500 మంది సర్పంచులు ఒకే వేదికపైకి వచ్చారన్నారు.

# ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు

**హైదరాబాద్, జూన్ 10 సిరి న్యూస్:**

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు. ఇదేనావి□ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు. ఆనాటి నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక్ ఎకానవి□ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానవి□కి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీని అడ్డుకోవాలని చాలా మంది కుట్రలు చేశారు. నగరాన్ని విస్తరించకపోతే 10లక్షల మంది ఐటీ నిపుణులు రాణించేవారా అని అన్నారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు. ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని హెచ్చరించారు.






# బీసీ రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్త ఉద్యమం: కవిత

**మొదటిపేజీ తరువాయి**

కవిత అన్నారు.

బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, శాసన మండలిలో తీర్మానాలు ఆమోదించి కేంద్రానికి పంపిందని గుర్తుచేశారు.

అయితే బిల్లును కేంద్రానికి పంపిన తర్వాత దాని ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించేందుకు మరింత బలమైన ఉద్యమం అవసరమని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా పోరాటం చేపడతామని కవిత ప్రకటించారు. ఈ అంశంపై వివిధ రాష్ట్రాల్లో ఉద్యమాలను విస్తరించనున్నట్లు తెలిపారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన తరపున పోటీ చేసే అభ్యర్థుల్లో 50 శాతం టికెట్లను బీసీ నాయకులకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయంగా, సామాజికంగా బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

సమావేశంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని రిజర్వేషన్ల అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.



# మెట్రో స్టేషన్ల కింద లీజుకు ఎలా ఇస్తారు

**మొదటిపేజీ తరువాయి**

లీజుకు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణ సందర్భంగా న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరాలు సమర్పించారు. మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల విషయంలో ఇప్పటికే జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న జీహెచ్ఎంసీ, మెట్రోస్టేషన్ల కింద ఉన్న వాణిజ్య స్టాళ్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో హైకోర్టు ఫుట్‌పాత్ స్థలాన్ని లీజుకు లేదా అద్దెకు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. పాదచారుల కోసం ఉద్దేశించిన ప్రాంతాల్లో వాణిజ్య కార్యకలాపాలకు అనుమతి ఇవ్వడం ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశంపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని ఆదేశించింది. ఈ ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారో పూర్తి నివేదికను సమర్పించాలని జీహెచ్ఎంసీ, హెచ్ఎఆర్ఎంఎల్‌కి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.




# ఇక అందరికీ ఒకటో తేదీనే జీతం!

**మొదటిపేజీ తరువాయి**

అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రతి నెల మొదటి తేదీనే జీతాలు అందుతున్నాయి. ఇప్పుడు కార్పొరేషన్లు, యూనివర్సిటీలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికీ ఈ నిబంధన వర్తింపజేస్తూ సర్క్యులర్ రావడంతో రాష్ట్రంలోని లక్షలాది మంది అవుట్‌సోర్సింగ్, కార్పొరేషన్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**ఉద్యోగ పక్షపాతిగా రేవంత్ సర్కార్..**

తెలంగాణలో ఉద్యోగులకు సమస్య వచ్చినప్పుడల్లా ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషిస్తూనే ఉంది.



మరోవైపు అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తోంది. ఇందుకోసం ప్రతి నెల లోటు బడ్జెట్ కనిపిస్తున్నప్పటికీ, అన్నిరంగాలను సమతూకంలో నడిపిస్తూ ముందుకు సాగుతోంది. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. ఉద్యోగులకు నెలలో మొదటి రోజే ఆర్థిక భారం మూలంగా బిల్లుల చెల్లింపుల్లో కొంత ఆలస్యమైనప్పటికీ, ఎప్పటికప్పుడు ఉద్యోగ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతూ వస్తోంది. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం పేరిట, జీతం వచ్చేలా చూడాలన్న నిర్ణయం అత్యంత సాహసోపేతమైనది. ఈ నిర్ణయంతో రేవంత్ సర్కార్ ఉద్యోగుల మనసుల్లో 'ఉద్యోగ పక్షపాతి'గా నిలిచిపోనుంది.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ సభా వేదికగా ఈ రోజు నుంచి హెల్మెట్, సీటు బెల్ట్ ధరించనిదే గ్రామంలోకి ఎవరికీ అనుమతి లేదని తీర్మానం చేస్తున్నామన్నారు. దేశంలో తెలంగాణ పోలీసు శాఖ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని, ట్రాఫిక్ నిబంధనలపై తమ గ్రామంలో అవగాహన కల్పించేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లా ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తం చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు డీజీపీ భగవత్ ఫసల్వాడి గ్రామానికి రావడం అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ అంటే మన ప్రయాణం సురక్షితంగా సాగి గమ్యస్థానానికి క్షేమంగా చేరుకోవడం అని తెలిపారు. డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చిన్న మొబైల్ ఫోన్ కొనుగోలు చేస్తేనే స్క్రీన్ గార్డ్ వేయిస్తామని, దానికంటే మన ప్రాణాలు, మన ప్రయాణం ఎంతో విలువైనవని గుర్తించాలని అన్నారు. ప్రాణ రక్షణలో భాగమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా కొనుగోలు చేసి వినియోగించాలని సూచించారు. కార్లలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాక ప్రయాణికులందరూ సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. యువత ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎంహెచ్‌వో లలిత, ఆర్డీవో రాజేందర్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎమ్మార్వో దశరథ్, జిల్లా పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఇక స్ట్రాంగ్ పోలీసింగ్!

**మొదటిపేజీ తరువాయి**

ఇక స్ట్రాంగ్ పోలీసింగ్ వ్యవస్థ ఉంటుందని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే నినాదం చట్టాన్ని గౌరవించేవారికే అని ఆయన పేర్కొన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో ఉద్యోగం అనే స్థాయినుండి ఇక్కడ కూడా ఉద్యోగం చేయొచ్చనే స్థాయిలో మార్పులు వచ్చాయని అయన అన్నారు. ఆదిలాబాద్ ఏ అనే అక్షరంతో ప్రారంభం అవుతుంది మేము కూడా ఇక్కడినుండి మా వ్యవస్థ పటిష్టం అయ్యేలా కార్యక్రమాలు చేపడతామన్నారు.

**గంజాయిపై ఉక్కుపాదం**

తెలంగాణ వ్యాప్తంగా గంజాయి సాగుపై కఠినంగా వ్యవహరిస్తున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ లో గంజాయి సాగు చేస్తున్న 252 ఎకరాల్లోని 110 మంది రైతులకు రైతు భరోసా రాకుండా చేశామన్నారు.అటవీ ప్రాంతాలలో గంజాయి ఎక్కువగా సాగవుతుందని అయన పేర్కొన్నారు. గంజాయి సాగు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

**మైనర్లకు వాహనాలు కొనివ్వద్దు**

తలిదండ్రులుమైనర్లకు వాహన కొనివ్వదని, వారిపై వత్తిడి ఉన్న సమాజ శ్రేయస్సు దృష్ట్యా సహకరించాలని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. మైనర్ల డ్రైవింగ్ అనేది నేరమని తెల్సిన వాహనాలు ఇవ్వడం ఏదైనా సంఘటన జరిగినపుడు తలిదండ్రులు సైతం నేరంలో భాగస్వామ్యులు కావాల్సి వస్తుందన్నారు. ప్రజలందరు సహకరిస్తేనే మైనర్ డ్రైవింగ్ నియంత్రణ సాధ్యమని అయన పేర్కొన్నారు.చాల మంది వాహనాలు నడుపుతు అందుకోసం లైసెన్స్ అవసరమన్న విషయాన్నీ కూడా తెలుసుకోవడం లేదన్నారు. అందుకోసమే గ్రామా సభల ద్వారా అర్హులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**సైబర్ క్రైమ్ ఇప్పుడు పెద్ద టాస్క్**

తెలంగాణ పోలీసులకు సైబర్ క్రైం పెద్ద టాస్క్‌గా మారిందని, నేరగాళ్లు ఎక్కడినుండో కొత్త కొత్త ఆలోచనలతో మోసాలు చేస్తున్నారని డీజీపీ అన్నారు. డిజిటల్ అరెస్ట్ లపై అవగాహనా కల్పించినా ఇంకా కొందరు మోసపుతూనే ఉన్నారని అయన పేర్కొన్నారు.ఇప్పుడు నేర స్వరూపమే పూర్తిగా మారిపోయిందని అయన అన్నారు.ఇన్వెస్టుమెంట్ ఫ్రాడ్ లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసులు కృషిచేస్తున్నారు.క్రైమ్ చేసే విధానంలో నేరగాళ్లు ఎప్పుడికప్పుడు అప్డేట్ కావడం కూడా పెద్ద సమస్య పరిణమించిందన్నారు. అత్యాశ పడేవాళ్ళు మోసపోతూనే ఉన్నారన్నారు.

**గ్రేహౌండ్స్, ఎస్ఐబి నుండి సిబ్బందిని మారుస్తున్నాం..**

రాష్ట్రంలో నక్సలిజం దాదాపుగా అంతరించి పోయిందని, అందుకోసమే ఏర్పాటు చేసిన గ్రేహౌండ్స్ లో నుండి సిబ్బందిని వేరే విభాగాలకు మారుస్తున్నామని డీజీపీ పేర్కొన్నారు. గ్రేహౌండ్స్ లో 1700 పోస్టులు ఉంటె 1200 సిబ్బంది ఉన్నారని అందులోనుండి. ఎస్ఐబి లో నుండి 800 మంది సిబ్బంది సేవలు పలు విభాగాల్లో వినియోగిస్తామన్నారు.రాష్ట్రంలో ట్రాఫిక్ మేనేజిమెంట్ రోడ్ సేఫ్టీ విబానికి ప్రాముఖ్యత పెరిగిందని అయన అన్నారు. వీటితో పాటు టీ స్పార్క్, విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ , ఫుడ్ అండ్.డ్రగ్స్ విభాగాల్లో ప్రాముఖ్యతలు పెరిగాయన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తున్నామని అయన పేర్కొన్నారు.

# సుస్థిర మైనింగ్‌లో సింగరేణి మరో మైలురాయి

**మొదటిపేజీ తరువాయి**



తన ప్రత్యేకతను చాటుకుంది. బెల్లంపల్లి ఏరియాలోని డోర్లీ2 ఓపెన్ కాస్ట్ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా మూసివేసినందుకు గుర్తింపుగా, గని ప్రారంభ సమయంలో డిపాజిట్ చేసిన సుమారు రూ.40 కోట్ల సొమ్మును వడ్డీతో సహా కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ సింగరేణికి తిరిగి చెల్లించింది. గనుల ప్రారంభం నుంచి మూసివేత వరకు అమలు చేయాల్సిన మైన్ క్లోజర్ ప్లాన్, పర్యావరణ పరిరక్షణ చర్యలు, భూ సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాలు తదితర అంశాలను సింగరేణి సంస్థ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా కచ్చితంగా అమలు చేసింది. డోర్లీ2 గని మూసివేత ప్రక్రియలో సింగరేణి చూపిన బాధ్యతాయుత వైఖరి, పర్యావరణ హిత చర్యలు, పారదర్శకత మరియు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన తీరుకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది. గనుల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇస్తూ సుస్థిర మైనింగ్ విధానాలను అమలు చేస్తున్న సింగరేణి సంస్థకు ఇది మరో విశిష్ట గుర్తింపుగా భావిస్తున్నారు.

**ఏమిటి ఈ ఎస్క్రో డిపాజిట్? ఎప్పుడు తిరిగి చెల్లిస్తారు ?**

కొత్తగా ఏదైనా గనిని ప్రారంభిస్తున్నప్పుడు ఆ గని జీవితకాలంలో అమలు జరపాల్సిన పర్యావరణహిత చర్యలు, గని మూసివేత నాటికి చేపట్టవలసిన ఇతర చర్యలపై కేంద్ర బొగ్గు మంత్రి శాఖ అనుబంధ సంస్థ అయిన కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ వారు కొన్ని నియమ నిబంధనలను సూచిస్తారు. ఈ నిబంధనలను సంబంధిత కంపెనీ ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుంది. ఇవి అమలు చేయటానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి అంత మొత్తాన్ని సదరు కంపెనీ నుండి ముందస్తు జాగ్రత్తగా ఒక డిపాజిట్ రూపంలో తీసుకుంటారు. కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తో పాటు, బొగ్గు గని యాజమాన్యం, బ్యాంకర్లు కలిసి ఈ మేరకు ఒక ఒప్పందం కుదుర్చుకొని సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేస్తారు. గని జీవితకాలం పూర్తి అయిన తర్వాత నిబంధనల ప్రకారం గని యాజమాన్యం హామీ ఇచ్చిన ప్రకారం పర్యావరణహిత చర్యలు పూర్తి చేసినట్లయితే సదరు డిపాజిట్ ను వడ్డీతో సహా తిరిగి గని యాజమాన్యానికి చెల్లిస్తుంటారు.ఇదే విధంగా సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియాలో డోర్లీ ఓపెన్ కాస్ట్2 గనికి 2013 14 లో అనుమతులు పొందింది. నిబంధనల ప్రకారం గని ప్రారంభం నుంచి చివరి వరకు తాను చేపట్టనున్న పర్యావరణ హిత చర్యలకు సంబంధించి అంచనా వ్యయం సుమారు 26.79 కోట్ల రూపాయలను కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ పేరుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద డిపాజిట్ చేసింది. కాగా ఈ గని ఏడు సంవత్సరాలు పాటు బొగ్గును ఉత్పత్తి చేసిన తర్వాత 202324 లో మూసివేశారు. అప్పటికే సింగరేణి సంస్థ దశలవారీగా ఒప్పందంలోని అంశాలను అమలు జరుపుతూ వచ్చింది. ఈ పనులు ఇచ్చిన హామీ ప్రకారం పూర్తి అయినాయా? లేదా? అనే అంశాన్ని ఒక థర్డ్ పార్టీ ఏజెన్సీ అయిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, శిబ్‌పూర్ (పశ్చిమబెంగాల్) ద్వారా జులై, 2024లో నిర్వహించారు. ఆడిట్లో అన్ని సక్రమంగా జరిగాయని సింగరేణి సంస్థ నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు జరిపిందని పేర్కొన్నారు. ఫలితంగా ఏడేళ్ల క్రితం డిపాజిట్ చేసిన సొమ్మును వడ్డీతో సహ కలిపి తిరిగి సింగరేణి సంస్థకు చెల్లిస్తున్నట్లు డిప్యూటీ అసిస్టెంట్ కోల్ కంట్రోలర్ ఆకాష్ శివ హరే తమ లేఖలో ఇటీవల పేర్కొన్నారు. మొత్తం రూ.40 కోట్లు చెల్లించాల్సి ఉండగా దీనిలో 90% డిపాజిట్ సొమ్ము 36.63 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నామని, మిగిలిన పది శాతం జస్ట్ ట్రాన్సిషన్ ప్రొవిజన్స్ అంశాలు పరిశీలించిన తర్వాత చెల్లిస్తామని పేర్కొన్నారు. అంటే దాదాపు రూ.40 కోట్లు తిరిగి సింగరేణి సంస్థ ఖాతాలో పడుతున్నాయి. దీనిపై సింగరేణి యాజమాన్యం తన సంతృప్తిని వ్యక్తం చేసింది.

**సంస్థ పాటించిన నిబంధనలు**

డోర్లీ ఓపెన్ కాస్ట్2 గని తవ్విన ప్రాంతంలో గతంలో ఉన్న దట్టమైన అడవికి సమంగా తిరిగి 162.517 హెక్టార్ల విస్తీర్ణంలో దట్టమైన అడవులను పెంచి అందజేసింది. గని తవ్వకానికి ముందు ఆ ప్రదేశంలో ఉన్న సారవంతమైన భూమి పైపొర మట్టి (టాప్ సాయిల్) సుమారు 19.76 లక్షల క్యూబిక్ మీటర్ల పరిమాణంను తొలగించి వేరేచోట భద్రపరిచి, దానిని ఓవర్ బర్డెన్ డంపులపై తిరిగి పరిచి, వాటిపై మొక్కలను పెంచింది. అందువల్లనే డోర్లీ ఓవర్ బర్డెన్ డంపుల మీద దట్టమైన అడవిగా ప్లాంటేషన్ పెరిగింది.3. ఓపెన్ కాస్ట్ నిర్వహించిన సమయంలో వాతావరణ కాలుష్యం జరగకుండా డ్రిల్ మిషన్ల వద్ద డస్ట్ కలెక్టర్లను ఏర్పాటు చేసింది. వెట్ డ్రిల్లింగ్ నిర్వహించింది. 28 కిలో లీటర్ల సామర్థ్యం గల వాటర్ స్ప్రింక్లర్ ఒకటి, పది కిలో లీటర్ల సామర్థ్యం గల వాటర్ స్ప్రింక్లర్ లు రెండు వినియోగించి నిరంతరాయంగా ధూళి లేవకుండా చర్యలు తీసుకుంది. కోల్ బంకర్లు సీ హెచ్ పీ ల వద్ద మిస్ట్ స్ప్రేయర్లను ఏర్పాటు చేసింది.

4. హాల్ రోడ్లకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటి గ్రీన్ బెల్టులు ఏర్పాటు చేసింది. ఇలా అనేక రకాల చర్యలు తీసుకోవడంతో పాటు వాతావరణ కాలుష్యం నియంత్రణలో ఉన్న విషయాన్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎన్విరాన్ మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ వారి ద్వారా ఆడిటింగ్ జరిపింది. 5. ఓపెన్ కాస్ట్ వల్ల జల కాలుష్యం జరగకుండా ఉండేందుకు ఓపెన్ కాస్ట్ చుట్టూతా పది కిలోమీటర్ల పొడవైన గార్ల్యాండ్ డ్రైనేజీ లు ఏర్పాటు చేసింది. రెండు చెక్ డ్యామ్‌లను నిర్మించి బురద నీరు ప్రకృతిలో కలవకుండా చర్యలు తీసుకుంది. ఐదు సెటిలింగ్ ట్యాంకులను ఏర్పాటు చేసింది. గని నుంచి విడుదలయ్యే నీటిని శుభ్రపరిచి సమీపంలోని కాలువల్లోకి పంపించింది. ఈ విధంగా తీసుకున్న చర్యలను కూడా ప్రభుత్వ గుర్తింపు పొందిన పై సంస్థ ద్వారానే ఆడిటింగ్ జరిపించింది.

మూసివేసిన గని వద్ద రక్షణ ఏర్పాట్లను చేపట్టింది. సెక్యూరిటీ గార్డ్ లను నియమించడంతో పాటు సూపర్ వైజర్లను కూడా నియమించింది. గని చుట్టూ కంచెను ఏర్పాటు చేసింది. గతంలో గని నిర్వహణ సందర్భంగా నిర్మించిన భవనాలను, నిర్మాణాలను సురక్షితంగా తొలగించింది. ఈ చర్యలను, వీటికి అయిన ఖర్చులు పరిశీలన బృందం తనిఖీ చేసి సంతృప్తి చెందిన తర్వాత సింగరేణి సంస్థ డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి కంపెనీకి చెల్లిస్తున్నట్లు కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ తెలియజేసింది. దీనిపై డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ శ్రీ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చిత్తశుద్ధితో చేపడుతున్న గని మూసివేత చర్యలకు నిదర్శనంగా కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ వారు డిపాజిట్ సొమ్మును తిరిగి కంపెనీకి చెల్లించారని గతంలో ఒక భూగర్భ గనికి (ఆర్కే 8 ఇంక్లైన్, శ్రీరాంపూర్) సంబంధించి రూ.4 కోట్ల డిపాజిట్ ను తిరిగి ఇదే విధంగా చెల్లించారని పేర్కొన్నారు. మూసివేత దశలో ఉన్న మరికొన్ని గనుల్లోనూ ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు పటిష్ట పర్యావరణ హిత చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. త్వరలో మరికొన్ని మూతబడిన గనులకు సంబంధించిన పనులు పూర్తి చేసి ఉన్నందున వాటి డిపాజిట్లు సింగరేణికి అందనున్నాయని పేర్కొన్నారు. డోర్లీ1 గనికి సంబంధించి కూడా తనిఖీలు చివరి దశలో ఉన్న నేపథ్యంలో దానికి సంబంధించి మరో రూ.60 కోట్లకు పైగా డిపాజిట్లు తిరిగి వచ్చే అవకాశం ఉందన్నారు.

## మెడికల్ కాలేజీల్లో తీరనున్న అధ్యాపకుల కొరత

- ఎంపికైన వైద్యుల లిస్టు విడుదల
- వైద్య విద్య ప్రమాణాల మెరుగు దిశగా కీలక అడుగులు




**హైదరాబాద్, జూన్ 10 సిరి న్యూస్:**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత తీర్చడంతోపాటు వైద్య విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నియామక ప్రక్రియలో మరో కీలక ముందడుగు పడింది. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 30 స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ డిపార్ట్‌మెంట్లలోని 433 పోస్టుల భర్తీ ప్రక్రియను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పూర్తి చేసింది. ఈమేరకు ఉద్యోగాలకు ఎంపికైన డాక్టర్ల లిస్టును బుధవారం బోర్డు విడుదల చేసింది. ఈ మెడికల్ కాలేజీలల్లోని 34 విభాగాలకు చెందిన మొత్తం 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి బోర్డు గతంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో అనస్తీషియా, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ విభాగాలకు చెందిన 174 పోస్టుల భర్తీ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఆ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇటీవలే నియామక పత్రాలు అందజేశారు. తాజాగా మిగిలిన 30 డిపార్టుమెంట్లలో 433 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలు, సెలక్షన్ లిస్టును ఎంహెచఎసఆర్‌బీ విడుదల చేసింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులతో పాటు, నాలుగు స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు సంబంధించిన సెలక్షన్ జాబితాను కూడా బోర్డు విడుదల చేసింది. ఉద్యోగాలకు ఎంపికైన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, స్పీచ్ పాథాలజిస్టులకు మంత్రి రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే వారికి నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు, టీచింగ్ హాస్పిటల్స్, ఇతర ఆరోగ్య సంస్థల్లో మానవ వనరులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత రెండున్నరేళ్ల కాలంలో ఆరోగ్య శాఖ పరిధిలో సుమారు 15 వేల పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు.

## ‘ఆపరేషన్ క్రాక్‌డౌన్’

- సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ సిఖాగోయల్



**హైదరాబాద్, జూన్ 10 సిరి న్యూస్:**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీఈసీఎస్‌బీ) ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు కలిసి ఆపరేషన్ క్రాక్‌డౌన్ పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిందితుల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించాయని సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ సిఖాగోయల్ ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరాల్లో అరెస్టయిన నిందితుల ప్రస్తుత ఆచూకీని గుర్తించడం, వారిపై నిఘా ఉంచడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో రాష్ట్రంలో నివసిస్తున్న 127 మంది నిందితులను గుర్తించారు. వారిలో 57 మంది రాష్ట్రానికి చెందినవారు, ఇతర రాష్ట్రాల పోలీసులచే వివిధ సైబర్ నేరాల్లో అరెస్టు అయిన వారు. 127 మంది నిందితుల్లో 48 మంది నకిలీ గుర్తింపుతో మోసం చేసేవారు. 27 మంది పెట్టుబడి మోసాలు, 11 మంది డిజిటల్ అరెస్ట్ మోసాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ మూడు రకాల నేరాలు మొత్తం నిందితుల్లో దాదాపు 68% వాటాను కలిగి వున్నాయన్నారు. ఇవే ఇప్పుడు సైబర్ నేరగాళ్ళు అత్యధికంగా వాడుతున్న పద్ధతులని వివరించారు. కాగా, అరెస్టయిన తర్వాత కూడా సైబర్ నేరగాళ్ళను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ), తెలంగాణ పోలీసులు సైబర్ మోసాల నుండి ప్రజలను రక్షించేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నేరగాళ్ళపై కఠిన చర్యలు తీసుకోవడానికి సదా సంసిద్ధంగా ఉన్నారన్నారు.

## ప్రైవేట్ కేసును అడ్డంపెట్టుకుని కుట్ర

- మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై ఎంపీ చామల

**హైదరాబాద్,జూన్10 సిరి న్యూస్:**



మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఓ ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని కావాలనే మీనాక్షి నటరాజన్ నామినేషన్ రిజెక్ట్ చేశారని విమర్శించారు. బీఎన్ఎస్ యాక్ట్ 230 ప్రకారం ఫామ్ 26 సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదన్నారు. బీజేపీ.. ఎన్నికలను వాళ్ల ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఈసీని అడ్డం పెట్టుకొని బీజేపీ ఎన్నికల్లో గెలుస్తోందన్నారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి రెండు రాజ్యసభ సీట్లకు అవకాశం ఉందని.. కాంగ్రెస్‌కు ఒక రాజ్యసభ వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. మూడో అభ్యర్థిని బీజేపీ ఎందుకు పోటీలో నిలబెడుతోందని ప్రశ్నించారు. ముందు నుంచే మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను తప్పించాలని బీజేపీ చూసిందని వ్యాఖ్యానించారు. బీజేపీ చేస్తున్న కుటిల రాజకీయం గురించి దేశ ప్రజలకు తెలియాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అని విమర్శించారు. రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు చేస్తే ఎప్పటికీ అధికారంలోకి రారని చామల కిరణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## ఓటరు నమోదులో ఐటీ వినియోగం పెంచాలి

- ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశం
- మాస్టర్ ట్రైనర్లు, డేటా ఆపరేటర్లకు శిక్షణ
- ఆన్‌లైన్ ఎన్యూమరేషన్‌పై ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచన
- తప్పులకు తావులేకుండా పకడ్బందీగా అమలుకు ఏర్పాట్లు

**తెలంగాణ బ్యూరో, జూన్ 10 సిరి న్యూస్:**

ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐటీ సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తూ ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా, మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లు, ఐటీ సపోర్ట్ బృందాలు, డేటా ఆపరేటర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాల రూపకల్పనలో ఐటీ వినియోగం అత్యంత కీలకమని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ఓటరు నమోదు ప్రక్రియ మరింత వేగవంతం, సమర్థవంతంగా సాగడంతో పాటు పారదర్శకత కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఓటర్లు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అందుబాటులో ఉంచిన వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని సూచించారు. భారత ఎన్నికల కమిషన్ అభివృద్ధి చేసిన ఈసీనెట్, బీఎల్ఓ యాప్‌ల ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత సులభతరం చేసే పలు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవస్థల వినియోగంపై మాస్టర్ ట్రైనర్లు, ఐటీ సపోర్ట్ బృందాలు క్షేత్రస్థాయిలో డేటా ఆపరేటర్లకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఓటర్లకు ఆన్‌లైన్ ఎన్యూమరేషన్ సౌకర్యంపై విస్తృత అవగాహన కల్పించాలని కూడా సూచించారు. అనంతరం రాష్ట్ర శిక్షణ నోడల్ అధికారి బి. చెన్నయ్య ఎస్ఐఆర్ ప్రక్రియలోని వివిధ దశలను వివరించారు. పీఎంఐటీ డి. చిరంజీవి ఈసీనెట్, బీఎల్ఓ యాప్‌ల వినియోగంపై సాంకేతిక శిక్షణ అందించారు. ఎన్యూమరేషన్ ఫారాల నమోదు, ఓటర్ల మ్యాపింగ్, సేకరించని ఫారాల వర్గీకరణతో పాటు ఇతర ప్రక్రియలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

## స్థిరాస్థి వ్యాపారి అరుణ్ కుమార్ దురాగతం

- భార్యపై అనుమానంతో కాల్పులు
- అక్కడిక్కడే మృతి చెందిన ఇల్లాలు



**హైదరాబాద్, జూన్ 10 సిరి న్యూస్:**

ఓ స్థిరాస్తి వ్యాపారి అనుమానంతో భార్యను తుపాకీతో కాల్చి చంపాడు. ఈ ఘటన హైదరాబాద్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న అరుణ్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మాట్లాడుకుందామని చెప్పి మరో వ్యక్తితో కలిసి తెల్లవారుజామున ఇంటికి వచ్చిన అరుణ్.. భార్య నిషారాణిపై కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. కాల్పుల శబ్దం విన్న స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మొదటి భార్యకు విడాకులిచ్చిన అరుణ్ కుమార్.. ఆమె సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. 3 నెలల క్రితం అంబర్‌పేటలో వాహన తనిఖీలు చేస్తుండగా.. అరుణ్‌కుమార్ తుపాకీతో పోలీసులకు చిక్కాడు. తుపాకీ సీజ్ చేయడంతో పాతబస్తీకి చెందిన స్నేహితుల ద్వారా మరో తుపాకీ కొనుగోలు చేసి దారుణానికి పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు.

## రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదు

- తెలంగాణలో ఇక బిజెపిదే తదుపరి అధికారం
- బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ జోస్యం



**భువనగిరి, జూన్ 10 సిరి న్యూస్ :**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డికి ఘోర ఓటమి తప్పదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి చదువు రాదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బుధవారం భువనగిరిలో ఎంపీ ధర్మపురి అర్వింద్ వి□డియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు వి□నాక్షి నటరాజన్‌పై ఈ రాష్ట్రంలో కేసు ఉన్నట్లు ఎన్నికల సంఘానికి ఎలా తెలిసిందంటూ సందేహం వ్యక్తం చేశారు. ఇది రేవంత్ రెడ్డి కుట్రో, కాంగ్రెస్ పార్టీ కుట్రో వాళ్లే తెలుసుకోవాల్సి ఉందని బీజేపీ ఎంపీ అభిప్రాయపడ్డారు. బీజేపీ నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండడం సహజమన్నారు. నరేంద్రమోదీ చరిష్మాను ఓట్లుగా మార్చకోవడంలో తెలంగాణ బీజేపీ విఫలమైందని విమర్శించారు. అక్రమ ఇసుక రవాణాకు లారీలు దొరుకుతున్నాయి.. కానీ ధాన్యం రవాణాకు దొరకడం లేదా? అంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. త్రిపుర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో□ కంటే తెలంగాణలో బీజేపీ విజయం సాధించడం సులభమన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి 32 లక్షల టన్నుల బియ్యం బకాయిగా ఉందని చెప్పారు. నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రతిపక్షం లేదన్నారు. కానీ నేడు చాలా ప్రతిపక్షాలు ఉన్న సమయంలో 12 ఏళ్ల పాటు మోదీ ప్రధానిగా ఉన్నారని ఎంపీ అర్వింద్ వివరించారు.



## కోలివింగ్ హాస్టళ్లపై విచారణ చేయాలి

- ప్రభుత్వానికి విహెచ్ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 10 సిరి న్యూస్:**

ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమవుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న కో'లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాలి. అక్కడ చోటుచేసుకుంటున్న పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. అలా చేసిన తర్వాతే వాటిని పూర్తిగా రద్దు చేయాలా? లేక కఠినమైన నిబంధనలను అమలు చేయాలా? అన్న విషయంపై స్పష్టత వస్తుంది. ఇలాంటి హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమాజంలో, వి□డియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కో'లివింగ్ హాస్టల్స్‌లో అమ్మాయిల తప్పా? లేక అబ్బాయిల తప్పా? తెలుసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు.

## వికసిత్ భారత్‌వైపు దూసుకుపోతోంది

**హైదరాబాద్, జూన్ 10 :**

దేశ చరిత్రలోనే అత్యధిక కాలం ప్రజల చేత ఎన్నికైన ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ ఒక కొత్త చరిత్ర సృష్టించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పేర్కొన్నారు. సుమారు 4,399 రోజుల పదవీ కాలాన్ని పూర్తి చేసి జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును దాటి అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగుతున్న నేతగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారన్నారు. ఈ అరుదైన ఘనతను పురస్కరించుకుని మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లో గల శివాలయంలో రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ ప్రజాసేవ, సుశాసనం, దేశ భద్రత.. ఇలా ప్రతి విషయంలోనూ మోదీ దేశాన్ని ప్రపంచ వేదికపై తలెత్తుకునేలా చేస్తున్నారని కొనియాడారు. గత పన్నెండేళ్లలో భారత్‌ను ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనంటూ ఆయన నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు దూసుకుపోతోందన్నారు. మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ఉండి దేశానికి మరింతకాలం సేవలందించాలని, దేశాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో, మండలంలో బీజేపీ కార్యకర్తలు ఈ రోజును ఒక పండుగలా జరుపుకుంటున్నారన్నారు. మోదీ పై దేవుని ఆశీస్సులు, ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ సంబరాల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ రామచందర్‌రావు ధన్యవాదాలు తెలియజేశారు.

# అందోలు ఆర్డీవో గా రమేష్ బాబు



**జోగిపేట, జూన్ 10 (సిరి న్యూస్):**

అందోలు - జోగిపేట ఆర్డీవో గా ఎస్. రమేష్ బాబు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఆర్డీవో గా పనిచేసిన పాండుకు డీఆర్ఓ గా పదోన్నతి లభించడంతో ఈ రోజు వరకు అదనపు బాధ్యతలను చేపట్టారు. అందోలు ఇంచార్జి తహసీల్దార్ మధుకర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది ఆర్డీవో రమేష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.

# ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ.



**రామాయంపేట, జూన్ 10 (సిరి న్యూస్)**

గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామసభలో ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ముఖ్య అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించి, గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల పురోగతి తదితర అంశాలపై వివరించారు. గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి గ్రామస్తులకు సూచించారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనురాధ నరేశ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. గ్రామసభ విజయవంతంగా నిర్వహించ బడింది.

# క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- **ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచింగ్ కేంద్రాలు, క్రీడా పోటీలు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 10 (సిరి న్యూస్):**

ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుల కోసం కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే, ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి క్రికెట్ క్లబ్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఒలింపిక్ డే సందర్భంగా ఒలింపిక్ రన్, సైకిల్ ర్యాలీ, మొక్కల నాటడం వంటి కార్యక్రమాలను త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు గ్రామీణ స్థాయి నుంచి క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి కోసం ఐదు మినీ స్టేడియాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే మైత్రి మైదానం వేదికగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలను ఏడాది పొడవునా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి, ఎల్లయ్య, హరికిషన్, బుచ్చిరెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలే ప్రాణాలకు రక్షణ కవచం

- **రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరం**
- **'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రహదారి భద్రతపై అవగాహన**
- **సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ సాధ్యం**
- **ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**
- **డీఎస్పీ ప్రభాకర్**

**గుమ్మడిదల, జూన్ 10( సిరి న్యూస్):**

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ ప్రభాకర్ సూచించారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మానవ తప్పిదాల వల్లనే సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంలో నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నపాటి జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించగలవని తెలిపారు. కుటుంబ సభ్యుల కోసం ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించాలని, గమ్యస్థానానికి ఆలస్యంగా చేరినా ఫర్వాలేదుగానీ, క్షేమంగా చేరుకోవడం ముఖ్యమని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశం, మున్సిపల్ కమిషనర్ దశరథ, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్



రావు, ఏఈ రవీందర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రమేష్, పద్మ, మాధవి, ప్రమీల, కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి**

గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాలు, నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ప్రజల భద్రతను మరింత మెరుగుపరుస్తాయని వివరించారు. నేరస్తులను గుర్తించడంలో, సంఘటనలను వేగంగా ఛేదించడంలో సీసీ కెమెరాల సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, పోలీసు శాఖకు సహకారం ఉంటేనే రోడ్డు ప్రమాదాలు, నేరాలను సమర్థవంతంగా నియంత్రించగలమని డీఎస్పీ పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి పౌరుడు చైతన్యవంతంగా వ్యవహరించాలని కోరారు.

# వామ్మో గోడ కోసం గొడవ పడితే మొదటి అంతస్తునే కూల్చేశారుగా

- **కాంపౌండ్ వాల్ పంచాయతీ ఫస్ట్ ఫ్లోర్ ఖాళీ**
- **పట్టుదలకు పోతే పై అంతస్తు ఊడింది**
- **ఉమెన్ రైట్స్ ఫిర్యాదు ఎఫెక్ట్**
- **జిహెచ్ఎంసి కూల్చివేత మొదలుపెట్టింది**
- **కోర్టు ఆర్డర్లతో యాజమానికి షాక్**
- **భారీ పోలీస్ బందోబస్తు నడుమ అంతస్తు కూల్చేత**
- **చట్టం అందరికీ ఒకటే కదా**
- **కోర్టు ఆదేశాలతో ఫస్ట్ ఫ్లోర్ నేలమట్టం**
- **వందలాది పర్మిషన్ లేని అంతస్తులపై యాక్షన్ ఎప్పుడు? బాధితులు**





**అమీన్ పూర్ జూన్ 10 సిరి న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ రాఘవేంద్ర కాలనీ లో నివాస–ముండే రామరాజు ఇల్లు పర్మిషన్ లేని ఆ మొదటి అంతస్తును వెంటనే కూల్చివేయాలంటూ న్యాయస్థానం జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించింది.

**రంగంలోకి జిహెచ్ఎంసి:**

కోర్టు ఆర్డర్స్ రావడంతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, భారీ పోలీస్ బందోబస్తు మధ్య సదరు ఇంటికి చేరుకున్నారు.



**లైవ్ డిమాలిషన్:**

అనుమతి లేని మొదటి అంతస్తును జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పూర్తిగా కూల్చివేశారు. వివాదానికి కారణం ఇద్దరి వ్యక్తుల మధ్య కాంపౌండ్ వాల్ రక్షణ గోడా అడ్డు వస్తుందనే చిన్న విషయంతో గొడవ మొదలైంది. ఈ వివాదంలో బాధితులు రాష్ట్ర మహిళా హక్కుల కమిషన్ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.కోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే స్పందించిన అధికారులు, ఆ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ ఆర్డర్స్ రావడంతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ నిర్మాణాన్ని కూల్చివేశారు.

**బాధితుల ఆవేదన:**

మా ఇల్లే కనిపించిందా? అమీన్పూర్ లో వందలాది అక్రమ కట్టడాలపై చర్యలేవి? బాధితుల ఫైర్ అసలు దొంగలను వదిలేసి అమ్మపై ప్రతాపమా ప్రభుత్వ భూములు మింగేస్తుంటే లేని రూల్స్ మా దగ్గరకు వచ్చేసరికి గుర్తొచ్చాయి అంటూ బాధితులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. పర్మిషన్ లేని బిల్డింగులు వేళ్ళల్లో ఉన్నాయి వాటిని కూల్చే ధైర్యం మీకు ఉందా? అధికారులకు బాధితుల సవాల్, అధికారుల వివక్షపై బాధితులు అగ్రహం వ్యక్తం చేశారు. వందలాది అక్రమ నిర్మాణాలు కళ్ళ ముందు కనిపిస్తున్న అధికారులు ఎందుకు కళ్ళు మూసుకున్నారని బాధితులు ప్రశ్నించారు. చిన్న వాళ్ళ పైనే ప్రతాపమా రాజకీయ బలబలాలు వెనుక బలం ఉన్న అక్రమార్కులను వదిలేసి కేవలం తమలాంటి సాధారణ ప్రజల ఇళ్లను టార్గెట్ చేసి కూల్చేయడం ఎంతవరకు న్యాయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.



# స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రజల సహకారం అవసరం






- **మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా.**

**రామాయంపేట, జూన్ 10 (సిరి న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం వార్డు సభలు నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి, ఆరు, ఏడవ వార్డులో నిర్వహించిన వార్డు సభల్లో చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త, వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, కమిషనర్ ఏ రవీందర్ పాల్గొన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం, ఇందిరమ్మ ఇల్లు, విద్యుత్ సమస్యలపై ప్రజలు తమ దరఖాస్తులను అందజేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, ఆర్థిక అభివృద్ధికి బ్యాంకుల ద్వారా రుణాలు పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు, రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో అభివృద్ధి నిధులు మంజూరు కానున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రజలందరూ సహకరించాలని రోడ్లపై చెత్త వేసి అపరిశుభ్రతకు నిలయాలుగా మార్చవద్దని, ఇంటి ముందుకు వచ్చిన చెత్త బండికి తడి పొడి చెత్త వేరు చేసి అందించాలని సూచించారు. ప్రాణాంతకంగా మారిన ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని సూచించారు. వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వర్షపు నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, గూగులోతు రవి నాయక్, శంకర్ గౌడ్, డాకి శ్యామల స్వామి, కోఆప్షన్ సభ్యులు దేమె యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచమ్మల గణేష్, చింతల యాదగిరి, చింతల స్వామి, డాకి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, రెండవ ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు

# యువకుడు ఆత్మహత్య

**పాపన్నపేట్ జూన్ 10 సిరి న్యూస్ :**



కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల పరిధిలోని పొడ్చన్ పల్లి గిరిజన తాండ లో చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి.పొడ్చన్ పల్లి గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ (28) ఓ ప్రయివేటు పెట్రోల్ పంపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన కేతావత్ నిఖిత తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేయగా సంసారం సపిగా సాగి ఇరువురు మగ సంతానం కావడం తో ఆర్థిక ఇబ్బందులతో తరుచు భార్య, భర్తల మధ్య గొడవ జరుగుతుండేదని. మంగళవారం మృతుడు విధులు ముగించుకొని ఇంటికి రాగ భార్య తో గొడవ జరుగడం తో ఈ విషయమై మృతుడు గ్రామ పెద్దల వద్ద చెప్పడం తో గ్రామ పెద్దలు ఇరువురిని పిలిపించి. నచ్చజేప్పి పంపించి వేశారు. అయితే సాయంత్రం మళ్ళీ భార్య, భర్తల మధ్య గొడవ చోటుచేదుకోవడం తో తీవ్ర మనోవేదనకు గురైన మృతుడు చస్తేనే సమస్యకు పరిష్కారం అంటు ఇంటి నుండి బయటకు వెళ్ళి తమ వ్యవసాయ క్షేత్రం లో ఉన్న చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టి వ్యవసాయ క్షేత్రం లో చెట్టుకు ఊరి వేసుకున్న మృతుణ్ణి గుర్తించి వెంటనే కిందకు దింపి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచేందున్నట్లు ధ్రువీకరించడం తో మృతుడి తల్లి దేవ్లీ పాపన్నపేట పోలీసుల కు పిర్యాదు చేయడం తో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని కుటింబికులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి తల్లి దేవ్లీ, భార్య నిఖిత, ఇరువురు కుమారులు ఉన్నారు.

# మునిపల్లి మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మునిపల్లి, జూన్ 10 (సిరి న్యూస్):**

మునిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 40 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 7 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు.సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడంలో ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ వీరేశం, ఉప సర్పంచ్ ఆనంద్, ఎంపీటీసీ పాండు, బుదేరా సర్పంచ్ మల్లేశం, తక్కడపల్లి సర్పంచ్ ఆనంద్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దారితప్పిన సూచిక బోర్డు



**గజ్వేల్ జూన్ 10 (సిరి న్యూస్ )**

ప్రయాణ దూరాన్ని తెలిపే సూచిక బోర్డుల గురించి పట్టించుకునే నాధుడే లేదు . అలాగే వాటి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తుండటంతో ప్రయాణికులు అయోమయానికి గురువుతున్నారు. ప్రతీ గ్రామం వద్ద ఆ గ్రామం పేరు, అలాగే ముందు వచ్చే రోడ్డు ఎలా ఉంది, ఇంకా ఎంత దూరంలో ఏఏ గ్రామాలు ఉన్నాయనే విషయాలను తెలుసుకునేందుకుగానూ రోడ్డు పక్కన సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. కానీ అవి ఎలా ఉన్నాయో ఏ అధికారి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. వర్షాకాలంలో ఈదురు గాలులకు సూచిక బోర్డులు ఎగిరిపోవడం గానీ, వంగిపోవడం గానీ, విరిగిపోవడం గానీ జరుగుతుంటాయి. అలా బోర్డులు అస్తవ్యస్తంగా ఉన్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదు. దీంతో వేల రూపాయలు వెచ్చింది ఏర్పాటు చేసిన ఆ బోర్డులు పనికిరాకుండా పోతున్నాయి. సూచిక బోర్డులు లేకపోతుండడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా వచ్చే వాహనదారులకు, తాము వెళ్లాల్సిన గ్రామం ఇంకా ఎంత దూరంలో ఉంది, రోడ్డు ఎలా ఉందో తెలియక తికమక పడుతున్నారు.మార్కూక్ మండలం గణేష్ పల్లి వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు వర్షాలు కురిసిన సమయంలో వీచిన గాలులకు కింద పడిపోయాయి. గణేష్ పల్లి గ్రామం పేరున్న బోర్డును వృథాగా రోడ్డు పక్కన పడి ఉంది,ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సూచిక బోర్డులను సరిచేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు

# అర్హులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుంటే.. పోరాటం తథ్యం!

- జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
- హెల్త్ కార్డును ప్రకటించాలి
- ఈ నెలాఖరులో జిల్లా యూనియన్ మహాసభ
- టీయూడబ్ల్యూజే(ఐజేయు) తీర్మానం

**సంగారెడ్డి : మే 10 (సిరి న్యూస్)**



సంగారెడ్డి జిల్లా లో మిగిలిన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే–ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం నాడు సంగారెడ్డిలో యూనియన్ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైజల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సిద్ధన్న పాటిల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు అనిల్ కుమార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల సమస్యపై, హెల్త్ కార్డుల అంశంపై చర్చించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించాలని తీర్మానించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా హెల్త్ కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల జారీలో చాలా ఆలస్యం అవుతుందని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయినప్పటికీ తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్ అహ్మద్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అనేకసార్లు విన్నవించడం జరిగిందని చెప్పారు.దీని ఫలితంగానే అనేక సవరణలు వచ్చాయని, దానివల్లనే చాలామందికి అక్రిడేషన్ కార్డులు జారీ అయ్యాయని వివరించారు. మిగిలిన వారికి కూడా ఎలాంటి కొర్రీలు వేయకుండా తక్షణమే కార్డుమ

# తహసీల్దార్ ఆఫీసు ఆవరణలో నేరేడిగుంట సర్పంచ్‌పై మహిళ దాడి

- వీడియో తీస్తున్న యువకుడిని చితకబాదిన మహిళ
- మహిళ పై సర్పంచ్ స్టేషన్ లో ఫిర్యాదు

**జోగిపేట జూన్ 10, (సిరి న్యూస్ ):**



అందోల్ మండలం నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్‌పై జోగిపేట తహసీల్దారు కార్యాలయం ఆవరణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు చూస్తుండగానే అదే గ్రామానికి చెందిన మహిళ కాలర్‌పట్టుకొని బూతులు తిడుతూ దాడి చేయడం స్థానికంగా సంచలనం రేపింది. ఈ సంఘటన బుధవారం తహసీల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం జరిగింది. నేరడిగుంట గ్రామానికి చెందిన సుశీల అనే మహిళకు చెందిన భూమిని సర్పంచ్ కుటుంబీకులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారన్న ఆరోపణపై మహిళ ఒకేసారి తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించింది. సర్పంచ్ కాలర్ పట్టుకున్నదాన్ని సర్పంచ్ అనుచరుడు సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తుండగా ఆ మహిళ అతడి కాలర్‌పట్టుకొని భూతులు తిడుతూ కొద్ది దూరం ఈడ్చుకొచ్చి పిడిగుద్దులు గుద్దడం కనిపించింది. అడ్డు వచ్చిన ఆమె భర్త శ్రీశైలంను కూడా కాలితో తన్ని ప్రక్కకు తోసేసింది. ఈ సంఘటనను అక్కడే ఉన్న సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధుల తన భూమిని పట్టాచేకున్నారంటూ అదే గ్రామానికి చెందిన ఓ మహిళ సర్పంచ్‌ను నిలదీసింది. బుధవారం జోగిపేట తహసీల్దారు కార్యాలయ ఆవరణలో చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నేరడిగుంట సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ కూడా హాజరయ్యారు. ఈ క్రమంలో సాయికిరణ్‌కు వరుసకు చిన్నమ్మ అయిన సుశీల అనే మహిళ తన భూమిని తిరిగి ఎప్పుడు పట్టా చేయిస్తావంటూ భూతులు తిడుతూ సాయికిరణ్ మీదకు దూసుకువెళ్లి కాలర్ పట్టుకొని లాగింది. ఇంతలో అక్కడే ఉన్న సర్పంచ్ అనుచరుడు మహిళను వీడియో చిత్రీకరిస్తుండగా సుశీల గమనించి అతడి కాలర్‌పట్టుకొని పిడిగుద్దులు గుద్దుకుంటూ సర్పంచ్ వద్దకు లాక్కొచ్చింది. ఈ గొడవను ఆపడానికి వచ్చిన సుశీల తన భర్తను అని చూడకుండా కాలుతో తన్నారు. ఈ సంఘటనను వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, నాయకుల ప్రజలు చూసుకుంటూ ఉండిపోయారు తప్ప అడ్డుకోవడానికి సాహసించలేక పోయారు.

**మహిళపై పోలీసులకు ఫిర్యాదు చేసాం సర్పంచ్**

తనపై దౌర్జన్యానికి పాల్పడి చంపుతానని బెదిరించిన సుశీల ఆమె భర్త శ్రీశైలంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ తెలిపారు. గ్రామంలో జరిగిన కుటుంబ తగాదాలను ఉద్దేశపూర్వకంగా అందరి ముందు తనపై దాడికి ప్రయత్నించిందని, నా అనుచరుడిని కాలర్‌పట్టుకొని అందరి ముందు లాక్కొని వచ్చిందని ఆయన తెలిపారు. భాద్యత గల సర్పంచ్ అని చూడకుండా బూతులు తిట్టిన మహిళపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి

**జోగిపేట, జూన్ 10, (సిరి న్యూస్):**

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని జోగిపేట మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్మెన్ కృష్ణారెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం జోగిపేట పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు నెం 14,15,17,18,19లకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడానికి యువత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి మంత్రి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారన్నారు. వైస్ చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ సర్‌పై వస్తున్న అపోహలను తొలగించుకోవాలని, అధికారులు ఇచ్చే సూచనలను పాటించాలని కోరారు. మున్సిపల్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయన్నారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు.ఎస్ఐ పాండు మాట్లాడుతూ డ్రగ్స్ అమ్మేవారి సమాచారం తమకు అందించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సేంద్రియ వ్యవసాయం, పంటలకు వచ్చే చీడపీడల నివారణ గురించి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వర్షాకాలంలో వచ్చే దోమల వ్యాధులు, డెంగ్యూ, మలేరియా నివారణ చర్యల గురించి, పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటా



చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు ఇంకుడు గుంతలు ప్రతి ఇంటి వద్ద నిర్మించుకోవాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మేఘరాణి, ఊర్మిల శశిరేఖ, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్, దుర్గేష్, నాయకులు శైలాన్, శ్రీనివాస్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడి ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు

- విద్యార్థులకు తొలిరోజే పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు
- పాఠశాలలకు చేరుకున్న పాఠ్య, నోటు పుస్తకాలు
- బడిబాటకు ముందే పంపిణీకి సిద్ధం

**(గుమ్మడిదల, సిరి న్యూస్)**

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయి. ఈనెల జూన్ 15న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి ప్రతి విద్యార్థికి పుస్తకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పాఠ్యపుస్తకాల



పంపిణీ కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు అవసరమైన పాఠ్యపుస్తకాలను దశలవారీగా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజే విద్యార్థుల చేతికి పుస్తకాలు అందించాలనే లక్ష్యంతో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోంది. విద్యా హక్కు ప్రతి విద్యార్థికి చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇప్పటికే పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు కూడా పాఠశాలల స్థాయికి చేరుకున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే బోధన, అభ్యాస ప్రక్రియ నిరాటంకంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ముందస్తు చర్యలతో విద్యార్థులు తొలి రోజు నుంచే పాఠ్యాంశాల అభ్యాసాన్ని ప్రారంభించే అవకాశం కలుగనుంది.

# జోగిపేటలో రూ.3 కోట్లతో బహద్దూర్‌ఖాన్ ఫంక్షన్ హాలు నిర్మాణం

- స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్‌లు

**జోగిపేట, జూన్ 10,(సిరి న్యూస్):**

జోగిపేట పట్టణంలో రూ. 3కోట్ల రూపాయలతో నిర్మించతలపెట్టిన బహుదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ స్థలాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఏఈ శ్రీకాంత్‌లు పరిశీలించారు. బహద్దూర్ ఖాన్ ఫంక్షన్ హాలు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కొలతలు చేసారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు చైర్మన్,వైస్ చైర్మన్‌లు పరిశీలించారు. త్వరలోనే పనులను మంత్రి ప్రారంభిస్తామన్నారు. మున్సిపల్ కమీషనర్ తిరుపతి, వార్డు కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్, ఏఈ శ్రీకాంత్, కో ఆప్షన్ మెంబర్ జిషాన్, ఆత్మ కమిటి డైరెక్టర్ ఖాలేద్, నాయకులు అబ్బాస్ , అనిల్, దుర్గేష్ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



# వర్గల్‌లో బీజేపీకి షాక్.. జనసేనలో చేరిన కీలక నేతలు

- కమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌరారంలో రాజకీయ సమీకరణాలు మార్పు

**గజ్వేల్ జూన్ 10 (సిరి న్యూస్ )**



వర్గల్ మండల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. గౌరారం గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు ఎల్కంటి మధుసూదన్ రెడ్డి, మాజీ బూత్ అధ్యక్షుడు పూదరి ప్రశాంత్ గౌడ్, బీజేపీ నాయకుడు పాశం నిఖిల్ రెడ్డి తమ అనుచరులతో కలిసి బీజేపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. జనసేన నాయకుడు కమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.గ్రామ స్థాయిలో బీజేపీకి కీలకంగా పనిచేసిన నాయకులు జనసేనలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. వర్గల్ మండలంలో జనసేన పార్టీ తన బలాన్ని పెంచుకునే దిశగా అడుగులు వేస్తుండగా, ఈ చేరికలు పార్టీకి మరింత బలాన్నిస్తాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఈ సందర్భంగా కమ్మరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే రాజకీయ శక్తిగా జనసేన ఎదుగుతోందన్నారు. యువత, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.వర్గల్ మండలంలో జనసేనకు ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని, ప్రతి గ్రామంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ జనసేనను బలోపేతం చేస్తామని వెల్లడించారు.జనసేనలో చేరిన నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన చూపుతున్న చిత్తశుద్ధి, పవన్ కళ్యాణ్ నాయకత్వం తమను ఆకర్షించాయని పేర్కొన్నారు. పార్టీ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని, గ్రామంలో జనసేన బలోపేతానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.ఈ చేరికలతో గౌరారం గ్రామంతో పాటు వర్గల్ మండల రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచిందని స్థానిక రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గ్రామ స్థాయిలో బీజేపీకి చెందిన కీలక నాయకులు జనసేనలో చేరడం రానున్న రోజుల్లో రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రోడ్లను మింగేస్తున్న నిర్మాణాలు.. టౌన్ ప్లానింగ్ మౌనం!

- నిబంధనలకు సమాధి.. అక్రమాలకు పచ్చజెండా..!

**గజ్వేల్ జూన్ 10 (సిరి న్యూస్)**





గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా 6వ వార్డులో సెట్‌బ్యాక్‌లు, రోడ్ల వెడల్పు నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు చేపడుతున్నా చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.18 నుంచి 20 అడుగుల వెడల్పు ఉండాల్సిన రహదారులు ఆక్రమణలతో కుచించుకుపోతుండగా, భవిష్యత్తులో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఫిర్యాదులు చేసినా నామమాత్రపు తనిఖీలకే పరిమితమవుతున్న అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాల్సింది పోయి మౌనం వీడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.మున్సిపల్ కమిషనర్ నిబంధనలు పాటించాలంటూ హెచ్చరిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమాల దూకుడుకు అడ్డుకట్ట పడకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. చట్టం సామాన్యులకేనా..? అక్రమార్కులకు మినహాయింపా..? అని ప్రజలు నిలదీస్తున్నారు.

# ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్దుర్తిలో ప్రత్యేక గ్రామసభ

- గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై అధికారుల సమీక్ష

**వెల్దుర్తి,జూన్ 10,(సిరి న్యూస్):**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆదర్శ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు మండల స్థాయి అధికారులు హాజరై గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనపై సమగ్రంగా చర్చించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు నీటి పారుదల, తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామస్థుల నుంచి వచ్చిన సమస్యలు, వినతులను స్వీకరించిన అధికారులు వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ వర్షాకాలం లో ఎటువంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రవణ్ పంచాయతీ సెక్రటరీ కృష్ణ, పోలీస్ సిబ్బంది, అగ్రికల్చర్ అధికారి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

- 109 రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటా
- భూ రైతుల సమస్యలపై అధికారులతో చర్చిస్తా
- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, జూన్ 10 (సిరి న్యూస్ ):**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం 1, 2, 11, 12, 13, 14, 15 వార్డులకు సంబంధించిన సభను మున్సిపల్ కమిషనర్ దశరథ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వార్డులకు సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వార్డు సభలో ప్రజలు తమ ప్రాంతాలకు సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 109 భూముల అంశం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూములకు సంబంధించి పలువురు రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు వంద గజాల ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ హామీ ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని అందించడంతో పాటు, ప్రకటించిన ఇళ్ల స్థలాల హామీని అమలు చేసి బాధిత రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సభలో ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు.

**19 రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటా**

109 సర్వే నంబర్ లో భూములు కోల్పోయిన రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, బాధిత రైతు కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తమ మద్దతు కొనసాగుతుందని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. త్వరలో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకొని ఉన్నట్లు ఆయన తెలిపారు బాధిత రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులలో త్రాగునీరు పారిశుద్ధ్యం రోడ్లు వీధి దీపాలు దగ్గర సమస్యలను విడుదలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్డు సభలో తహసీల్దార్ పరమేశం, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, ఏఈ రవీందర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రమేష్, పద్మ, మాధవి, ప్రమీల, కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు 50000/-లు విరాళం!

- మెదక్ జిల్లాకాంగ్రెస్ అధికార ప్రతినిధి,ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్

**శివంపేట్ జూన్ 10 ( సిరి న్యూస్ )**



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పిల్లుట్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి సంతోష& గంగాధర్ తన వంతు సహాయంగా రూ 50 వెయ్యిల రూపాయలు విరాళాన్ని నిర్వాహకులకుఅందజేయడం జరిగింది ఈ సందర్భంగా బండారి గంగాధర్ మాట్లాడుతూ గ్రామాలలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని. మన పిల్లుట్ల గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయంగా ఉందని భావించడం జరిగింది... అలాగే మన మన గ్రామంలో మహనీయుల విగ్రహాలకు గాని గ్రామ అభివృద్ధికి కానీ తీర్చిదిద్దడానికి తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటానని వారు చెప్పడం జరిగింది...., అడిగిన వెంటనే కాదనకుండా విరాళాన్ని అందజేసిన దాత బండారి గంగాధర్ గారికి అంబేద్కర్ యువజన సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది....ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అడ్వైజర్ ముంద్రాతి బాలేష్. వార్డు సభ్యులు బుచ్చి బాలేష్. ఈరన్ రాజు. ముంద్రాతి బాబు. దాసరి కృష్ణ. జోగు ఏసు. మొనగారి బంటి.తదితరులు పాల్గొన్నారు...,

# సెన్సార్ బోర్డు సభ్యురాలిగా గీతం అధ్యాపకురాలు..

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్.. హైదరాబాద్ రీజియన్‌లో నియామకం..

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 10 (సిరి న్యూస్):**



హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మైథిలి మారట్ అనూప్‌ను భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) హైదరాబాద్ రీజియన్ సలహా మండలి సభ్యురాలిగా నియమించింది.సీబీఎఫ్‌సీ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలికర్ జారీ చేసిన ప్రకటన ప్రకారం, ఆమె మూడేళ్ల కాలానికి లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు.డాక్టర్ మైథిలి ప్రముఖ ప్రదర్శన కళాకారిణి, విద్యావేత్త, పరిశోధకురాలు. రెండు దశాబ్దాలకు పైగా భారతీయ శాస్త్రీయ నృత్య రంగానికి, ముఖ్యంగా మోహినియాట్టానికి సేవలందిస్తున్నారు. కళారంగానికి చేసిన విశేష కృషికి గాను తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆమెను 'రుక్మిణి దేవి అరుండేల్ అవార్డు–2025'తో సత్కరించింది.ఐఐటీ బొంబాయి నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన ఆమె ప్రస్తుతం గీతంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె నియామకంపై గీతం యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ, ఇది విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొంది.

# రణభేరి మహాసభను విజయవంతం చేయాలి



**మునిపల్లి జూన్ 10 (సిరి న్యూస్)**

జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న రణభేరి మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మునిపల్లి మండలం బుదేరాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భువనగిరి సభ తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కుల సాధనకు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవనుందని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు యూసుఫ్, నరేష్, తప్రీస్, శీను, మైబెల్లి రాజుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీనాక్షి నామినేషన్ రద్దుపై ఆందోళన..

## అక్రమ కేసు ప్రతుల దహనం

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 10 (సిరి న్యూస్):**




తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వెనుక బీజేపీ కుట్ర ఉందని సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ, పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి ఆరోపించారు.బుధవారం పటాన్చెరు పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి, అక్రమ కేసు ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను కుట్రపూరితంగా తిరస్కరించారని ఆరోపించారు. జూన్ 18న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో ఆమె పోటీ చేసేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, సాయిలు ముదిరాజ్, కార్మిక సంఘ నాయకులు రాజు, రతన్ సింగ్, వినోద్, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ ఉసిరికిపల్లి గ్రామానికి వైకుంఠ రథం అందజేత

**శివంపేట్ జూన్ 10 ( సిరి న్యూస్ )**




ఉసిరికిపల్లి గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ సామాజిక బాధ్యత (సిఎస్ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేసింది. ఫ్లెమింగ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జె.ఎం. ప్రకాష్ (మేనేజింగ్ డైరెక్టర్ )అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమంలో ఫ్లెమింగ్ సంస్థ ప్రతినిధులు రామ్‌కుమార్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్)జె.మనోహర్ (హెడ్ – హెచ్ఆర్),జి.రాజేంద్ర (సైట్ హెచ్ఆర్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు ఫ్లెమింగ్ లాబొరేటరీస్ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు మర్రి సుజాత కృష్ణారెడ్డి – సర్పంచ్,జి.సురేందర్ రెడ్డిఉప సర్పంచ్, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు,జి.వేణు,జి.నరసింహారెడ్డి,కే బాలు యేసు,వెంకీ,జనార్ధన్ రెడ్డి,ఎన్. కృష్ణ, గోపాల్అ లాగే ఉసిరికిపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తహసీల్దార్ ఎదుట వ్యక్తి అత్మహత్యయత్నం...

- వట్ పల్లిలో పెట్రోల్ పోసుకుని ఒంటికి నిప్పటించుకునే ప్రయత్నం...
- అడ్డుకున్న సిబ్బంది

**జోగిపేట, జూన్ 10, (సిరి న్యూస్):**

తమ ఆధీనంలోని వ్యవసాయ భూమిని ఇతరులకు పౌతి మార్పిడి చేసేందుకు కుట్రలు చేస్తున్నారంటూ వట్‌పల్లి తహశీల్దార్ జంగేశ్వర్ ఎదుట ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునే ప్రయత్నం చేసిన ఘటన కలకలం రేపింది. సకాలంలో కార్యాలయ సిబ్బంది స్పందించడంతో ఏలాంటి ప్రమాదం జరగలేదు. వట్‌పల్లి శివారులోని 83 సర్వేనంబర్‌లోని 9.02 ఎకరాల భూమి అనుభవదారు కాలంలో మండలం గట్‌పల్లికి చెందిన మాణిక్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రాంరెడ్డిల పేరిట ఉండడంతో గత కొన్నేండ్లుగా వీరి కుటుంబీకులే సాగు చేసు కుంటున్నారు. 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టర్‌ల్‌ను ప్రవేశపె ట్టడంతో అనుభవదారు కాలం తొలగించింది. దీంతో అప్పటి నుంచి పట్టాదారు కాలంలో గట్‌పల్లి గ్రామానికి చెందిన బాషామియా, గూడ్ సాబ్‌ల పేరిట వచ్చింది. అయితే బాషామియా, గూడ్ సాబ్‌లు చనిపోవడంతో వీరి కుటుంబ సభ్యులు తమ పేరిట పౌతి మార్పిడి కోసం బుధవారం స్లాట్‌బుక్ చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాణిక్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రాంరెడ్డి కుటుంబ సభ్యులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని పౌతి మార్పిడిని అడ్డుకున్నారు. తాము గత కొన్నేండ్లుగా ఈ భూమిని సాగు చేసుకుం టున్నామని, ఈ భూమిని ఇతరులపై ఏలా చేస్తారంటూ తహసీల్దార్ జంగేశ్వర్‌ను నిలదీశారు. తమ భూమిని ఇతరులపై పట్టా మార్పిడి చేస్తే ఊరుకునేది లేదని పట్టుబట్టారు. అంతేకాకుండా వీరి కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా శ్రీనివాస్‌రెడ్డి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటిం చుకునే ప్రయత్నం చేయగా, కార్యాలయ సిబ్బంది అతనిని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీహరితో పాటు పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు నచ్చజేప్పి అక్కడి నుంచి పంపించేశారు. ఈ విషయంపై తహశీల్దార్ జంగేశ్వర్‌ను వివరణ కొరగా 2016లో ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగడంతో, దరణీలో బాషామియా, గూడ్ సా»Œ ల పేరు వచ్చిందని, వీరిద్దరూ చనిపోవడంతో పౌతి మార్పిడికి అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకే ళ్తామని, వారి సూచన మేరకు నిబంధనల ప్రకారం పట్టా మార్పిడి చేస్తామని, ప్రస్తుతానికి పౌతి మార్పిడిని నిలిపివే స్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.





# ఘనంగా జన్మదిన వేడుక

- దుర్గమ్మ చల్లగా దీవించమ్మ...
- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తాను..
- ఆపద ఉంది అంటే నేనున్నాను తిరుపతి రెడ్డి..

**పాపన్నపేట్ జూన్ 10 సిరి న్యూస్ :**



నా జన్మదిన సందర్భంగా ప్రముఖ దేవాలయమైనటువంటి ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి దర్శించుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి దయ ఎప్పటికీ ఇలాగే ఉండాలని అలాగే ప్రజలకు ఎప్పుడు మంచే చేస్తానని ప్రజల వద్ద సేవకుడా ఉంటానని తిరుపతిరెడ్డి తెలిపారు. మెదక్ జిల్లాలో ఇంతటి ఆదరణ నాపై ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు కానీ వీని ఎరుగని రీతిలో ఇంతటి ఆదరణతో నేను జన్మదిన వేడుకలు చేసుకుంటానని ఎప్పుడు అనుకోలేదని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు అండదండలు నాపై ఇలాగే ఉండాలని ప్రజలకు ఎప్పుడు మంచే చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు అనేక రకాలుగా సేవలు ప్రజలకు అందిస్తూనే ఉన్నానని, ప్రతి ఇంటికి ఆపద వస్తే ఏదైనా అందించడానికి సిద్ధంగా ఉన్నానని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఒక సేవకొడుకులా బారాస ప్రభుత్వానికి పనిచేస్తూనే ఉన్నాను భవిష్యత్తులో కూడా ఇలాగే సేవలందిస్తానని తెలిపారు, ఇంట్లో పెళ్లి ఉంటే పుస్తెల అందించడం అలాగే ఎవరైనా బాధలో ఉంటే నా వంతు సహకారం అందించడం నాకు మా తల్లిదండ్రులు నేర్పిన మానవత్వంగా నేను ముందుకు సాగుతున్నానని అన్నారు. ఇక్కడికి వచ్చిన అందర్నీ చూస్తే చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాగే సేవలు చేస్తూ పార్టీని బలోపేతంగా చేస్తూ నా వంతు సహకారం అందిస్తానని నేను కానీ నా కుటుంబం గానీ ఎప్పటికీ బారాస ప్రభుత్వానికి పనిచేస్తామని అన్నారు.





# ధరల దోపిడీపై, ప్రజలపై మోపిన భారాన్ని వెంటనే తగ్గించాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వియస్. బోస్.

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 10, సిరి న్యూస్ :**

బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్–డీజిల్, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, విద్యా–వైద్య ఖర్చులు నిరంతరం పెరుగుతూ సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యాయని తీవ్రంగా ఖండించారు. 2014లో సుమారు ₹410 ఉన్న గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ ధర ప్రస్తుతం ₹1150 దాటిందని, అంటే 100 శాతానికి పైగా పెరుగుదల అయిందని పేర్కొన్నారు. పెట్రోల్ ధరలు లీటర్‌కు ₹70 నుండి ₹117కు చేరుకున్నాయని, డీజిల్ ధరలు కూడా భారీగా పెరిగాయని వారు చెప్పారు. వంటనూనె ధరలు కొన్నేళ్లలో లీటర్‌కు ₹90–100 నుండి ₹170–200 వరకు పెరిగాయని, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాలు, గుడ్లు, బియ్యం ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో ఒక మధ్యతరగతి కుటుంబం నెలవారీ ఖర్చు గత దశాబ్దంలో దాదాపు రెట్టింపు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలకు ప్రజలకు సబ్సిడీలు ఇవ్వడం భారంగా ఎందుకు కనిపిస్తోందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే, మార్కెట్లో మాత్రం అధిక ధరలకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు పట్టించుకోకుండా ప్రచార ఆర్భాటాలకు, కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సీపీఐ హెచ్చరిస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని, పెట్రోల్, డీజిల్, ఎల్పిజి గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు సరసమైన ధరలు అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిపిఐ కార్యవర్గం జిల్లా డి ఆర్ ఓ మాలతీ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ చదివిన పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

- మౌలిక వసతుల మెరుగుదల, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తామని హామీ
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక ప్రతినిధి, జూన్ 10, సిరి న్యూస్:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) చదువుకున్న చారిత్రాత్మక పాఠశాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం సందర్శించి పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, మౌలిక వసతులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ఈ ప్రాంతంలో ఆధునిక సదుపాయాలతో కూడిన పాఠశాల భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుబ్బాక పట్టణంతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఈ



విద్యాసంస్థను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## ఆకునూరులో బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు




**చేర్యాల రూరల్, జూన్ 10,సిరి న్యూస్:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం లోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం గ్రామములో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, పిల్లల భవిష్యత్తుకు పునాది వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఉప్పల ప్రభాకర్, బూరుగు సత్యనారాయణ, పోల వెంకటేశ్వర్లు, ఆరేళ్ల కృష్ణమూర్తి తోపాటు ప్రముఖులు అందె నాని బాబు, శ్రీకాంత్, కాలువల మాధవరెడ్డితో పాటు పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## మట్టిలోని మాణిక్యాలు.. ఘనమైన ఫలితాలు..

- ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా కె.ఎం.పాండు మెమోరియల్ గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కాలేజ్:

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 10,సిరి న్యూస్ :**

తాము పేదరికంలో జీవిస్తున్నా తమ పిల్లలు మాత్రం ఉన్నత చదువులు చదవాలని ఆలోచించే తల్లిదండ్రులు అప్పు చేసి మరి ఫీజులను చెల్లిస్తూ చదివిస్తుంటే, మరికొందరు తల్లిదండ్రులు మాత్రం తమకు ఉన్న దాంట్లో పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలనుకుంటారు మరి కొంతమంది. ఇలాంటి వారికే వరప్రదాయనిగా మారింది "కెఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల – కుత్బుల్లాపూర్". మొట్టమొదటిసారిగా ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఆ ప్రజా నాయకుడి తపన, ప్రైవేట్ కళాశాల దీటుగా ఆ ప్రభుత్వ కళాశాలలో అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధనా విధానం వెరిసి నేడు ఇంతటి విజయాన్ని చేకూర్చి పెట్టాయి.

**కళాశాల ఏర్పాటు ఉద్దేశ్యం..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు ఉన్నతమైన వృత్తి విద్యను అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ.వివేకానంద్ తన సొంత నిధులతో వారి తండ్రిగారైన కె.ఎం.పాండు జ్ఞాపకార్థం నిర్మింపచేసి 17, ఆగస్ట్ 2023 ప్రారంభోత్సవం చేసుకోగ మొదటి విద్య సంవత్సరంలో 368 విద్యార్థులతో ప్రారంభమైన ఈ కళాశాల 2025 – 2026 విద్యా సంవత్సరం నాటికి 926 మంది విద్యార్థులతో "ఇంతింతై వటుటింతై" అన్నట్టుగా ప్రతి విద్యా సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెరుగుతూ ఇతర ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా మారింది "కెఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల – కుత్బుల్లాపూర్".

**వినూత్నమైన వృత్తి విద్యా కోర్సులు.. ఉపాధి కల్పనే లక్ష్యం..**

కళాశాల ప్రారంభమైన మొదటి విద్యా సంవత్సరం నుంచే లైఫ్ సైన్సెస్ కోర్సులతో పాటు ఉపాధిని కల్పించే కోర్సులను విద్యార్థులకు అందజేస్తూ కళాశాల మంచి పేరు గడిచింది. వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా బైపిసి, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఇసి కోర్సులతోపాటు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ( ఎంపిహెచ్డబ్ల్యు ), మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం.ఎల్.టీ), కంపెనీ సెక్రటరీ (సిఎస్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈటీ), ఫార్మా టెక్నాలజీ వంటి కోర్సులను అందిస్తుండటంతో విద్యార్థుల ప్రవేశాలు ఘననీయంగా పెరిగాయి. గత విద్యా సంవత్సరంలోప్రవేశపెట్టిన ఫార్మా టెక్నాలజీ కోర్సులోనూ 98% విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రైవేట్ కళాశాలలకు ఏ మాత్రం తీసుకోవంటూ నిరూపించారు.

**మట్టిలో మాణిక్యాలు..ఘనమైన ఫలితాలు..**

విద్యాభ్యాసంలో తమ పేదరికం ఎప్పటికీ అడ్డు కాదు అంటూ ఈ కళాశాల విద్యార్థులు 2026వ సంవత్సరంలో సాధించిన ఫలితాలే నిదర్శనం. ఈ క్రమంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సులో జీ. భాగ్యశ్రీ (981) మార్కులు సాధించగా, ఎం.ఎల్.టీ కోర్సులో కే. పూజిత (970) మార్కులు సాధించగా, కంపెనీ సెక్రటరీ కోర్సులో ఏ. అక్షయ (966), టీ.రోషిని (966) మార్కులు సాధించగా, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులో ఎం. లిఖిత (943), పి. శ్రీహరి (936) సాధించగా, ఎంపీసీ – 2 లో 1000 మార్కులకు గాను పి. జోష్ణ (981), వి.వర్షిత (951), వడ్ల వర్షిత (940) సాధించగా, బైపిసి–1 లో 470 మార్కులకు గాను వాలియా జబీన్ (428) సాధించగా, సిఇసి – 2 లో 1000 మార్కులకు గాను బి. సంజన (839) మార్పులను సాధించగా, హెచ్ఈసి–2 లో 1000 మార్కులకు గాను కె. మాలతి (882) మార్కులు సాధించారు.

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సత్కారం..**

ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విద్యార్థులను బుధవారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. విద్యాభ్యాసం ద్వారానే మనలోని అజ్ఞానాన్ని రూపుమాపవచ్చని నమ్మే మా నాన్నగారైన "కె. ఎం.పాండు" గారి సంకల్పానికి నిదర్శనంగా ప్రతి నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పనతో కూడిన ఉన్నత విద్యను అందించాలనే ధ్యేయంతో ఏర్పాటుచేసిన ఈ వోకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఇదేవిధంగా ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో నిరుపేద విద్యార్థులకు ఉపాధిని కల్పించే మరిన్ని కోర్సులను ప్రారంభించడంలో కళాశాల ప్రిన్సిపల్ లకు నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యార్థుల ప్రవేశాలకు అనుగుణంగా అదనపు తరగతి గదులను నిర్మింప చేస్తామని, సుదూర ప్రాంతాల నుండి విద్యాభ్యాసం కోసం పాఠశాలకు వచ్చే కళాశాల సిబ్బంది, విద్యార్థుల కోసం బస్టాప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేఎం.పాండు గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్, కళాశాల సిబ్బంది, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ నారాయణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రోలింగ్ వచ్చినప్పటికీ తగ్గని జాన్వీ క్రేజ్..



బాలీవుడ్ యంగ్ హీరోయిన్ జాన్వీ కపూర్ ఇటీవల గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన 'పెద్ది' మూవీలో నటించింది. ఇక ఈ సినిమా జూన్ 4న విడుదలై బాక్సాఫీసు వద్ద పలు రికార్డులు బ్రేక్ చేస్తోంది. కానీ జాన్వీ కపూర్ పాత్రపై మాత్రం దారుణమైన ట్రోలింగ్ జరుగుతోంది. ఆమెను ఇందులో ఓ గ్లామర్ బొమ్మగా మాత్రమే చూపించారని విమర్శలు వస్తున్నాయి. దీంతో ఈ విషయం తెలుసుకున్న బుచ్చిబాబు సనా ఇప్పటికే క్షమాపణలు చెప్పి ఆ సీన్లను తొలగించిన విషయం తెలిసిందే. 'పెద్ది' బ్లాక్ బస్టర్ హిట్‌గా దూసుకుపోతూ.. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబడుతోంది. ఇక జాన్వీ కపూర్ ట్రోలింగ్‌పై ఇప్పటికే హీరోయిన్లు, సినీ స్టార్స్ స్పందించి ఆమెకు మద్దతుగా నిలిచారు. ఇక జాన్వీ తెలుగు ఇండస్ట్రీని వీడే సమయం ఆసన్నమైందని కూడా నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, జాన్వీ కపూర్ ఓ బంపర్ ఆఫర్ దక్కించుకున్నట్లు టాక్. ట్రోలింగ్ వచ్చినప్పటికీ అమ్మడు హార్రర్ మూవీలో నటించజేసేందుకు మేకర్స్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. కల్ట్ క్లాసిక్ హారర్ ఫాంటసీ చిత్రంగా గుర్తింపు పొందిన 'తుంబాడ్' దర్శకుడు రాహి అనిల్ బర్వే ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. ఈ చిత్రంతో ప్రేక్షకులకు కొత్త అనుభూతి అందించేలా ఉండబోతోందని టాక్. ఈ ప్రాజెక్ట్‌కు మద్దతుగా ప్రముఖ నిర్మాణ సంస్థ జీయో స్టూడియోస్ నిలవడంతో సినిమాపై హైప్ క్రియేట్ అవుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌పై జాన్వీ కపూర్ కూడా ప్రత్యేక ఆసక్తి చూపుతున్నట్లు టాక్. కేవలం నటించడం మాత్రమే కాకుండా పాత్ర కోసం పూర్తిస్థాయి సన్నాహాలు చేయాలని కూడా ఆమె నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేకమైన ట్రైనింగ్ కూడా తీసుకోవాలనుకుంటుందట.


# ఆ ప్రాజెక్ట్స్ ప్రారంభించడానికి ఉత్సాహంగా ఉన్నాను..

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ గత ఏడాది 'మ్యాక్స్' సినిమాతో ప్రేక్షకులను అలరించారు. కానీ హిట్ అందుకోలేకపోయారు. ప్రస్తుతం భారీ బడ్జెట్ సైన్స్ ఫిక్షన్ 'బిల్లా రంగా బాషా' చిత్రంలో నటిస్తున్నారు. ఈ మూవీకి 'విక్రాంత్ రోణ' ఫేమ్ అనూప్ భండారి దర్శకత్వం వహించనున్నారు. ఈ హిట్ కాంబోలో మరో మూవీ రాబోతుండటంతో 'బిల్లా రంగా భాషా'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం 2209వ సంవత్సరంనేపథ్యంలో సాగే ఒక సైన్స్ ఫిక్షన్, యాక్షన్, అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇందులో కిచ్చా సుదీప్ సరసన రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు టాక్. ఈ సినిమా కన్నడతో పాటు తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. 'హనుమాన్' ఫేమ్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. కిచ్చా సుదీప్ సొంత బ్యానర్ సుప్రి యాన్వి పిక్చర్స్ స్టూడియో కూడా ఈ నిర్మాణంలో భాగస్వామిగా ఉంది. ఇదిలా ఉంటే.. కిచ్చా సుదీప్ 'బిల్లా రంగా భాషా'తో పాటు మరో నాలుగు సినిమాలు చేస్తున్నట్లు గత కొద్ది కాలంగా పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. అందుకే కాస్త గ్యాప్ తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు నెట్టింట పలు పోస్టులు పెడుతున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఈ విషయంపై కిచ్చా సుదీప్ ట్విట్టర్ ద్వారా రియాక్ట్ అయ్యారు. తన కెరీర్ పట్ల గానీ, అభిమానుల ప్రేమ పట్ల గానీ తాను ఎప్పుడూ అశ్రద్ధగా లేనని స్పష్టం చేస్తూనే, రాబోయే సినిమాలపై క్రేజీ అప్‌డేట్స్ ఇచ్చారు. "మీ అందరి మాటలు వింటున్నాను. సినిమాలకు దూరంగా ఉండి వేరే పనుల్లో బిజీగా ఉన్నానంటే.. దానికి కారణం మీ ప్రేమను గానీ, ఈ అద్భుతమైన కెరీర్‌ను గానీ తక్కువగా చూడటం కాదు. నాకు కథలు చెప్పడం, చిత్రాల ద్వారా మిమ్మల్ని అలరించడం కంటే ఇష్టమైన పని మరొకటి లేదు. నన్ను మళ్లీ సినిమాల్లో చూడాలని మీరు చేస్తున్న ఈ వేక్ అప్ ప్రయత్నం నిజంగా చాలా బాగుంది. నా పని పట్ల మీకున్న ప్రేమకు ఇది నిదర్శనం.. అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అంటూ ఎమోషనల్ అయ్యారు. తాను సినిమాలకు విరామం ఇవ్వడానికి గల కారణాన్ని కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. "కొన్నిసార్లు మన చుట్టూ ఉన్న మనుషులకు, కొన్ని పరిస్థితులకు మన అవసర, మద్దతు చాలా అవసరం అవుతాయి. అందుకే ఈ చిన్న బ్రేక్ తీసుకున్నాను. కానీ ఈ విరామంలో కూడా నేను ఖాళీగా లేను.. ఒక బాధ్యతాయుతమైన పనిలోనే ఉన్నాను" అని వివరించారు. అంతేకాకుండా అభిమానులను ఖుషీ చేసే వార్తను ప్రకటిస్తూ.. జూన్ 26వ తేదీ నుంచి 'బిల్లా రంగా భాషా' అనే చిత్రంతో మళ్లీ షూటింగ్ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నట్లు ప్రకటించారు. అక్కడి నుండి ఇక ఏమాత్రం గ్యాప్ లేకుండా వరుసగా సినిమాలు చేస్తానని ప్రామిస్ చేశారు. ఇప్పటికే 4 స్క్రిప్ట్‌లను లాక్ చేశానని, వాటన్నింటినీ వీలైనంత త్వరగా పట్టాలెక్కించడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ఈ ప్రకటనతో సుదీప్ అభిమానులు పండగ చేసుకుంటున్నారు.



# 'ఆల్ఫా' టీజర్‌పై షారుఖ్ ఖాన్ ప్రశంసలు.. ఆలియాను సిగ్మా గర్ల్ అంటూ పోస్ట్

యష్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ ప్రాజెక్ట్ 'ఆల్ఫా'. హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా శివ రావల్ తెరకెక్కిస్తుండగా.. ఇందులో ఆలియా భట్, శార్వరి వాఘ్, బాబీ డియోల్, అనిల్ కపూర్ ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ విడుదలై నెటిజన్లతో పాటు స్టార్ హీరోల ప్రశంసలు దక్కించుకుంటూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. తాజాగా, 'ఆల్ఫా' టీజర్‌పై బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ ప్రశంసలు కురిపిస్తూ.. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్ట్ పెట్టారు. ఈ సినిమాలో లీడ్ రోల్ చేస్తున్న అలియా భట్ యాక్షన్‌పై షారుఖ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వెల్ డన్ అలియా.. కొన్ని ఏళ్లుగా నీ నటనతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టావు , ఇప్పుడేమో విలన్ల ఎముకలు విరుస్తున్నావు . రోజురోజుకూ నీ టాలెంట్ పెరుగుతూనే ఉంది. ఈ 'ఆల్ఫా' సినిమా అందరి మనసులు గెలవాలని కోరుకుంటున్నాను. అలాగే సీక్వెల్ కోసం కొందరు విలన్లనైనా ప్రాణాలతో వదిలేయ్..గోగెట్ దెమ్ సిగ్మాగర్ల్!" అంటూ అలియాను సరదాగా అభినందించారుటీజర్‌లో మెంటర్‌గా, విలన్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించిన బాబీ డియోల్‌ను షారుఖ్ ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. "లార్డ్ బాబీ.. నువ్వు విలన్‌గా బ్యాడ్‌గా ఉన్నప్పుడే చాలా బాగుంటావు. నీకు నా పెద్ద హగ్" అని రాసుకొచ్చారు. చివర్లో ఈ చిత్ర దర్శకుడు శివ్ రావైల్‌తో పాటు 'ఆల్ఫా' టీమ్ మొత్తానికి షారుఖ్ ఖాన్ తన బెస్ట్ విషెస్ తెలియజేశారు. షారుఖ్ చేసిన ఈ పోస్ట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. కాగా.. 'ఆల్ఫా' చిత్రం జూన్ 3న థియేటర్స్‌లోకి రాబోతోంది.







# డబ్బు కోసం నేను సినిమాలు చేయడం లేదు..

కోలీవుడ్ యంగ్ బ్యూటీ దుషారా విజయన్ ప్రస్తుతం మకుటం, జిడిఎన్ సినిమాలతో ఫుల్ బిజీగా అయిపోయింది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ రెండు చిత్రాలు త్వరలోనే విడుదల కాబోతున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దుషారా సినిమా ఇండస్ట్రీలో టాలెంట్ ప్రాధాన్యత, పారితోషికం గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడారు. "నేను నా కెరీర్‌ను మోడలింగ్‌తో ప్రారంభించాను. మోడలింగ్‌లో కేవలం గ్లామర్‌గా కనిపించడమే ముఖ్యం, అక్కడ నటీనటులను ఒక వస్తువులా చూసే ప్రమాదం ఉంది. కానీ సినిమాలో మాత్రం టాలెంట్‌కే మొదటి స్థానం దక్కుతుంది. కొందరు స్టార్ హీరోలు కేవలం పాన్-ఇండియా క్రేజ్ ఉండి, ఒక నిర్దిష్టమైన లుక్ ఉన్న గ్లామరస్ హీరోయిన్లతోనే పని చేయడానికి ఇష్టపడతారు. కానీ నా విషయానికి వస్తే, దర్శకులు నా టాలెంట్‌ను చూసే నన్ను సంప్రదిస్తున్నారు. అందుకే నా కెరీర్ పరంగా నేను చాలా సంతృప్తిగా ఉన్నాను" అని దుషారా తెలిపారు. అలాగే తాను డబ్బు కోసం సినిమాలు చేయడం లేదని.. తనకు మంచి బ్యాక్‌గ్రౌండ్ ఉందని స్పష్టం చేశారు. ఒకవేళ చిత్రాలు చేయడం మానేసినా తన ఫ్యామిలీ తనను చూసుకోగలదని అన్నారు. కాబట్టి తనకు పారితోషికం కంటే నటన ముఖ్యమని.. డబ్బు అనేది అదనపు బోనస్ మాత్రమే అని తెలిపింది. ప్రస్తుతం తనకు ఇస్తున్న పారితోషికంతో తాను చాలా సంతోషంగా ఉన్నట్లు దుషారా విజయన్ స్పష్టం చేశారు.

# నేనేం పాపం చేశానని వరుస కష్టాలు చుట్టుముడుతున్నాయి..



మెగాస్టార్ చిరంజీవి చిన్నకూతురు శ్రీజ ఒకప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేశారు. 2007లో శిరీష్ భరద్వాజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఓ కూతురు పుట్టాక మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకుని విడిపోయారు. 2016లో మళ్లీ నటుడు కల్యాణ్ దేవ్‌ను రెండో పెళ్లి చేసుకోగా.. మరోసారి కూతురు జన్మించింది. కానీ వీరి కాపురం సవ్యంగా సాగలేదు. 2022లో విడాకులు తీసుకుని విడిపోయారు. విడాకులతో నిత్యం వార్తల్లో నిలిచిన శ్రీజ.. మొత్తానికి అన్నింటికీ దూరం అయి ప్రస్తుతం తన పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు. ఇన్నాళ్లకు మళ్లీ తాను అనుభవిస్తున్న బాధను బయటపెడుతూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేసి వార్తల్లో నిలిచారు. మొత్తానికి తను బాధల నుంచి బయటకు ఎలా వచ్చిందో వివరిస్తూ.. అసలు నాకే ఎందుకిలా జరుగుతోందని, నేనేం పాపం చేశానని ఇంత క్షోభ అనుభవిస్తున్నానని చాలా కాలం నాలో నేను బాధపడ్డానని ఆమె తెలిపారు. ఒకదాని తర్వాత ఒకటి కష్టాలు చుట్టుముడుతున్నప్పుడు ఎంతో మదనపడ్డానని, కానీ రాను రాను ఆ బాధ నుంచి నెమ్మదిగా బయటకు వచ్చానని చెప్పారు.

మన జీవితం ఎందుకు ఇలా ఉంది అని బాధపడటానికి బదులుగా, ఆ పరిస్థితిని మార్చుకోవడానికి మనమేం చేయగలమనే విషయాన్ని తెలుసుకోవడమే అసలైన మార్పు అని శ్రీజ వివరించారు. తనలో వచ్చిన మార్పు గురించి చెబుతూ.. సెల్ఫ్ మాస్టరీ ప్రాజెక్ట్ వల్ల తన ఆలోచనల్లో మంచి క్లారిటీ వచ్చిందని, జీవితం ఎంతో ప్రశాంతంగా మారిందని పేర్కొన్నారు. అసలు తనేంటో తనకు తెలిసిందని చెప్పారు. ఒకప్పుడు తన లైఫ్‌లో జరిగిన తప్పులే తన గుర్తింపును నిర్ధారిస్తాయని అనుకున్నానని, కానీ అది ఎంతమాత్రం నిజం కాదని తెలుసుకున్నానని వివరించారు. బాధ అనేది తనలో ఒక భాగం మాత్రమేనని, కానీ అదే జీవితం కాదని ఆ తర్వాత అర్థమైందని చెప్పుకొచ్చారు. మనిషిలో ఇంకా ఎన్నో లేయర్స్ ఉంటాయని, వాటిని ఒక్కొక్కటిగా తెలుసుకోవడం ఎంతో బాగుందని శ్రీజ అభిప్రాయపడ్డారు. ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడిన ఆమె ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. నిజంగా చాలా గ్రేట్ అని, ఎంతో మందికి ఇదొక మంచి ఇన్స్పిరేషన్ సూపర్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# ఆ తమిళ బ్లాక్‌బస్టర్ సినిమా లైఫ్‌టైమ్ కలెక్షన్లను క్రాస్ చేసిన 'కరుప్పు'



సూర్య హీరోగా తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం ఇప్పటికే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటించగా, ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. చాలా కాలంగా సరైన విజయాల కోసం ఎదురుచూస్తున్న సూర్యకు ఈ సినిమా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, 'కరుప్పు' సినిమా ఓ తమిళ బ్లాక్‌బస్టర్ లైఫ్‌టైమ్ కలెక్షన్లను దాటేసినట్లు తెలుస్తోంది. కొంతకాలం క్రితం శివ కార్తికేయన్ హీరోగా నటించిన 'అమరన్' చిత్రం భారీ విజయాన్ని అందుకుని అద్భుతమైన వసూళ్లు సాధించింది.

అయితే ప్రస్తుతం 'కరుప్పు' సినిమా ఆ మూవీ లైఫ్‌టైమ్ కలెక్షన్లను అధిగమించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇంకా ఈ చిత్రం మంచి వసూళ్లను రాబడుతూనే ఉందని సమాచారం. ఇదిలా ఉంటే, ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ కూడా ఖరారైంది. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో జూన్ 12వ తేదీ నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఇక తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' అనే టైటిల్‌తో విడుదలై, టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కూడా మంచి విజయాన్ని అందుకుంది.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.